తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

13- జనవరి

2026

సంపుటి 100

సంచిక 70

వెల రూ. 500


Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna


## జిల్లాల పునర్విభజనకు కమిషన్

-విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ఏర్పాటు చేస్తాం -వారసత్వ అప్పులు, తప్పులను కప్పిపుచ్చుకుంటూ వెళ్తున్నాం -టీజీఓ డైరీ ఆవిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: జనవరి 12, తరంగాలు: జిల్లాల పునర్విభజనపై ఎలాంటి అపోహలొద్దని.. ఈ ప్రక్రియను హేతుబద్ధంగా చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. త్వరలోనే హైకోర్టు లేదా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆ కమిషన్ ఆర్నెల్లపాటు రాష్ట్రమంతటా తిరిగి అభిప్రాయాలు స్వీకరిస్తుం దని పేర్కొన్నారు. సచివాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీఓ) కేంద్ర సంఘం 2026 డైరీ, క్యాలెండర్‌ను ఆయన సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "గతంలో నచ్చితే నజరానా అన్నట్లు.. మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాలు ఏర్పాటుచేసి వెళ్లిపోయారు. ఒక జిల్లాలో ఒక నియోజకవర్గం.. మరో జిల్లాలో 14 నియోజకవర్గాలున్నాయి. అశాస్త్రీయంగా విభజించారు. వరంగల్, హనుమకొండలను ఒకటే జిల్లా చేయాలని డిమాండ్ వస్తోంది. జిల్లాలు తగ్గించడమా? పెంచడమా అనేది నేను చెప్పను. హేతుబద్ధంగా జరగాలి. జిల్లాల పునర్విభజనపై వచ్చే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో కూలంకషంగా చర్చిద్దాం.మేం వచ్చిన తర్వాత పోలీసు కమిషనరేట్ సరిహద్దులు మాత్రమే మార్చాం. దొరల కోట పేరుపెడితే రాచకొండ కమిషనరేట్ పేరు సహేతుకంగా లేదనే మార్పుచేశాం మనమంతా ఒకే కుటుంబచా లామంది సంఘాల నేతలు ప్రభుత్వంతో కుమ్మక్కయ్యారని అంటున్నారని ప్రచారం జరుగుతోంది. మనమంతా ఒకే కుటుంబం.. మేం నిర్ణయాలు తీసుకుంటే.. మీరు అమలు చేస్తారు. కలిసి ఉంటే అసూయపడే వారు ఎప్పుడూ ఉంటారు. గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన అప్పులను, తప్పులను కప్పిపుచ్చుకుంటూ వెళ్తున్నాం. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపు మొత్తాన్ని పెంచుతాం. గతంలో మీకు వేతనాలు వివరాలు 2లో..



పిఎస్ఎల్వి-సి

## 62 ప్రయోగం విఫలం

నాలుగు దశల్లో ప్రయోగం పూర్తి చేసేందుకు ప్రణాళిక

మూడో దశలో సాంకేతిక లోపం తలెత్తి ప్రయోగానికి బ్రేక్

అంతరాయానికి గల

కారణాలను విశ్లేషిస్తాం: ఇస్రో చైర్మన్ నారాయణన్

శ్రీహరికోట, జనవరి 12 తరంగాలు: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సోమవారం ఉదయం 10.18 గంటలకు శ్రీహరికోట కేంద్రంగా ప్రతిష్ఠాత్మకంగా పీఎస్ఎల్వీ- సీ62 రాకెట్ ప్రయోగానికి అంతరాయం ఏర్పడింది. దేశ రక్షణ రంగానికి విశేష సేవలందించే 'అన్వేష' అనే ఈవోఎస్-ఎన్ 1 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రయోగించిన రాకెట్‌లో సమస్య తలెత్తింది. ప్రయోగం మొత్తం నాలుగు దశల్లో పూర్తి కావాల్సి ఉండగా, మూడో దశ తర్వాత అడ్డంకులు ఎదురయ్యాయి. మూడో దశ చివర్లో నిర్దేశించిన మార్గంలో రాకెట్ వెళ్లకపోవడంతోనే ఈ అంతరాయం ఏర్పడింది. ప్రయోగంపై ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ స్పష్టత ఇస్తూ.. మూడో వివరాలు 2లో..

## కార్నర్ మీటింగ్‌కు అనుమతులున్నాయా?

మీ పార్టీ నిబంధనలను పాటించిందా?

జన సందోహ నియంత్రణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు ?

టీవీకే అధ్యక్షుడు విజయ్‌కి సీబీఐ కీలక ప్రశ్నలు



2లో..

## సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలి

సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలి

అదే న్యాయపరమైన మార్గం

రిట్ పిటిషన్‌తో ఉపయోగం ఉండదు

డిస్పోజ్డ్ ఆఫ్ చేసినట్టుగా ప్రకటించిన సుప్రీంకోర్టు సీజేఐ



2లో..

## జిల్లాల జోలికొస్తే.. అగ్గిపుట్టిస్తాం

రైతులకు యూరియా ఇవ్వలేని సీఎం పాలమూరుకు ఏం చేస్తారు?

నిజాయతీగల మోసగాడు సీఎం రేవంత్‌రెడ్డి

ఓపిక పట్టండి.. భవిష్యత్తు బీఆర్ఎస్‌దే..

ఉమ్మడి పాలమూరులో 14 సీట్లు గెలుస్తాం

మహబూబ్‌నగర్ సభలో బీఆర్ఎస్ నేత కేటీఆర్



మహబూబ్‌నగర్, జనవరి 12, తరంగాలు: కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడున్న జిల్లాల్లో ఏ ఒక్క జిల్లాను తొలగించే ప్రయ త్నం చేసినా బీఆర్ఎస్ అగ్ని రాజేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'భవిష్యత్తు అంతా మనదే, కాస్త ఓపిక పట్టండి' అని కార్యకర్తలకు భరోసానిచ్చారు. మంగళవారం మహబూబ్‌నగ ర్‌లో బీఆర్ఎస్ సర్పంచులను కేటీఆర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచులు ఎవ్వరు కూడా భయపడకూ డదని త్వరలోనే మన ప్రభుత్వం వస్తుందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో కొడంగల్‌తో సహా 14 సీట్లు బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు విజయం అందించాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. రైతులకు యూరియా ఇవ్వలేని ముఖ్యమంత్రి పాలమూరుకు ఏం చేస్తారని ప్రశ్నించారు. తాము సబ్జెక్ట్ మాట్లాడితే ఆయన బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. 'నేను మీ పాలమూరు బిడ్డను ఆశీర్వదించండి' అంటూ మాయమాటలు చెప్పి రేవంత్‌రెడ్డి సీఎం సీటులో కూర్చున్నారని విమర్శించారు. సీఎం వివరాలు 2లో..

## బీసీలకు 34 శాతానికి పైగా రిజర్వేషన్లు

- బీసీలకు 34 శాతానికి పైగా రిజర్వేషన్లు-ఎస్సీ, ఎస్టీలకు కలిపి 15 శాతానికి పైగా..

-మున్సిపాలిటీల్లో రిజర్వేషన్లపై బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక

హైదరాబాద్ జనవరి 12, తరంగాలు: రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ డెడికేటెడ్ కమిషన్ ప్రభుత్వానికి సోమవారం నివేదిక సమర్పించింది. మున్సిపాలిటీల వారీగా వార్డులు, ఛైర్‌పర్సన్ల స్థానాలకు బీసీ రిజర్వేషన్లను పేర్కొంది. మొత్తం 50 శాతం రిజర్వేషన్లలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు తీసివేయగా మిగిలినవి బీసీలకు కేటాయించింది. గ్రామాలతో పోల్చితే పట్టణాల్లో ఎస్సీ, ఎస్టీ జనాభా తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీలకు కలిపి దాదాపు 15 శాతానికిపైగా రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు సమాచారం. బీసీలకు 34 శాతానికిపైగా రిజర్వేషన్లు కల్పించాలని కమిషన్ పేర్కొన్నట్లు తెలిసింది. కమిషన్ నివేదిక ఆధారంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లను ఒకటి, రెండు రోజుల్లో ఖరారు చేసే అవకాశం ఉంది. అనంతరం తుది నివేదికను రాష్ట్ర ఎన్నికల సంఘానికి పురపాలక శాఖ అందజేస్తుందిరాష్ట్రంలో 52,42,993 మంది ఓటర్లురాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న 117 పురపాలికలు, ఆరు కార్పొరేషన్లలో మొత్తం 52,42,993 మంది ఓటర్లు ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. మొత్తం ఓటర్లలో 25,62,358 మంది పురుషులు కాగా, 26,80,005 వివరాలు 2లో..




పని చేయకపోతే


## పోస్టింగ్ ఇవ్వం

ఒకరిద్దరికి అలా చేస్తే మిగిలినవారికి చురుకు వస్తుంది

నిధులున్నా ఎందుకు ఖర్చు చేయరు?

అధికారులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం

ఫిబ్రవరి నెలకే బడ్జెట్ పూర్తి చేద్దామని సూచన



8లో..

## పతంగ్ ఎగరేసిన ప్రధాని మోడీ

అస్థిరతను అధిగమించేలా బంధాల బలోపేతం

గాంధీ బోధనలు ఇప్పుడింకా అవసరం

మోదీతో భేటీలో జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్

అహ్మదాబాద్,జనవరి 12, తరంగాలు: ప్రపంచవ్యాప్త అస్థిర పరిస్థితుల్లో సవాళ్లను ఉమ్మడిగా ఎదుర్కొనేందుకు పరస్పరం సహకరించుకోవాలని భారత్, జర్మనీ ప్రతిపాదించుకున్నాయి. ఆ మేరకు బంధాలు బలోపేతం చేసుకోవాలని జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్, ప్రధాని నరేంద్రమోదీ నిర్ణయించుకున్నారు. మహాత్మాగాంధీ బోధనలు ఇప్పుడింకా అవసరమని ఫ్రెడ్రిక్ పేర్కొన్నారు. భారత్‌లో రెండ్రోజుల పర్యటన కోసం సోమవారం వచ్చిన ఆయన అహ్మదాబాద్‌లో మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరువురు కలిసి సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించారు. పతంగుల పండుగలో పాల్గొన్నారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, విలువైన ఖనిజాలు, సెమీ కండక్టర్లు, శాస్త్ర-సాంకేతిక రంగాలు, విద్య, నైపుణ్యం, పరిశోధన రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవాలని రెండు దేశాలూ నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు ఇరువురు నేతల సమక్షంలో 19 ఒప్పందాలపై సంతకాలు వివరాలు 2లో..



ఇరాన్ ప్రభుత్వం

## హద్దు మీరుతోంది !

ఇంటర్నెట్ సేవల నిలిపివేత తగదు

మేం 'స్పేస్ ఎక్స్' సాయంతో సేవలను పునరుద్ధరిస్తాం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

అవసరమైతే సైనిక చర్యకు దిగుతామని పరోక్ష వ్యాఖ్యలు



2లో..

# పతంగ్ ఎగరేసిన ప్రధాని మోడీ

మొదటి పేజి తరువాయి

జరిగాయి. రక్షణరంగ పరిశ్రమలు, ఉన్నత విద్యారంగంలోనూ సహకారానికి మార్గసూచీ రూపొందించుకోనున్నాయి. టెలికాం రంగంపై విడిగా ఒక ఒప్పందం కుదిరింది. మొత్తం వాణిజ్యరంగ విస్తరణకు భారత్–ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా కొలిక్కి తీసుకురావాలని నేతలిద్దరూ ప్రతిపాదించారు. భారత్‌లో ఉన్న వ్యాపార పరిమాణం, జర్మనీ నవకల్పనలు చేతులు కలిపితే రెండు దేశాలకే కాకుండా ప్రపంచానికంతటికీ సుస్థిర పరిష్కారాలు చూపించవచ్చని మోదీ చెప్పారు. భారత్–జర్మనీ సీఈవోల వేదిక సమావేశంలోనూ ఆయన ప్రసంగించారు. జర్మనీ మీదుగా వెళ్లే భారతీయులకు వీసా–రహిత ట్రాన్సిట్ అవకాశాన్ని కల్పిస్తామని ఫ్రెడ్రిక్ ప్రకటించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరుగుతున్న అంతర్జాతీయ గాలిపటాల పండగలో సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్ఎఫ్‌టీఏ పూర్తయితే కొత్త శిఖరాలకు సంబంధాలు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) పూర్తయితే భారత్–జర్మనీ, భారత్–ఈయూ సంబంధాలు కొత్త శిఖరాలకు చేరుకుంటాయని ఫ్రెడ్రిక్ పేర్కొన్నారు. ద్వైపాక్షిక సంబంధాలపై చర్చల అనంతరం మోదీ, ఆయన సంయుక్తంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'మా ప్రభుత్వ హయాంలో వ్యాపారానికి, వ్యాపార సహకారానికి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. భారత్‌లో వ్యాపార అవకాశాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. పరిశ్రమలు, సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారానికి మన రెండు దేశాలకు అనేక అవకాశాలున్నాయి' అని ఫ్రెడ్రిక్ చెప్పారు. భారత్ నుంచి నైపుణ్య కార్మికులు, నర్సుల అవసరం తమ దేశానికి ఎక్కువగా ఉంటోందన్నారు. నేతలిద్దరూ సబర్మతి నదీ తీరానికి చేరుకున్నారు. భారత్–జర్మనీ సీఈవోల ఫోరం సమావేశంలో మోదీ ప్రసంగించారపదపదవే వయ్యారి గాలిపటమా..!అంతర్జాతీయ పతంగుల పండుగ–2026ని మోదీ ప్రారంభించగా ఇద్దరు అగ్రనేతలు కలిసి గాలిపటాలను వీక్షించారు. వాటిని ఎలా తయారుచేస్తారో మహిళా కళాకారుల్ని అడిగి తెలుసుకున్నారు. పైకప్పులేని వాహనంలో మైదానంలో విహరించారు. స్వయంగా గాలిపటాలు ఎగరవేసి ఆనందించారు. గాలిపటాలు ఎగురవేయడంలో ప్రావీణ్యం ఉన్న 135 మంది ప్రతినిధులు 50 దేశాల నుంచి వచ్చి దీనిలో పాల్గొన్నారు. మరో వెయ్యి మందివరకు ఔత్సాహికులు పాలుపంచుకుంటున్నారు. ఈ నెల 14 వరకు ఇది కొనసాగనుంది. ఐదు లక్షలమంది పర్యాటకులు వీటిని వీక్షించడానికి వస్తారని అంచనా. ధన్యవాదాలు మోదీజీ తనను భారత్‌కు, ముఖ్యంగా గుజరాత్‌కు ఆహ్వానించిన మోదీకి ఫ్రెడ్రిక్ ధన్యవాదాలు తెలిపారు. ఛాన్సలర్‌గా తాను సందర్శిస్తున్న మొదటి ఆసియా దేశం భారత్ కావడం యాదృచ్ఛికం కాదన్నారు. జర్మనీ విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని మోదీ ఆహ్వానించారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం సహా అనేక ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై తామిద్దరు చర్చించినట్లు తెలిపారు. కీలక సాంకేతికతలు, యంత్రాల విషయంలో పూర్తిగా ఒకరిపై ఆధారపడుతున్న దేశాలకు ప్రస్తుతం ఎదురవుతున్న అనుభవాలను గుర్తుచేశారు. నాలుగేళ్లుగా జర్మనీలో చిక్కుకుపోయిన అరిహా షా అనే బాలికను స్వదేశానికి పంపించడం గురించి ఫ్రెడ్రిక్ వద్ద మోదీ ప్రస్తావించారు.

## బీసీలకు 34 శాతానికి పైగా రిజర్వేషన్లు

మొదటి పేజి తరువాయి

మంది మహిళా ఓటర్లు, 630 మంది ఇతరులు ఉన్నట్లు పేర్కొంది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా తుది ఓటర్ల జాబితాను సోమవారం ప్రచురించారు. త్వరలో షెడ్యూలురిజర్వేషన్లపై పురపాలక శాఖకు బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక సమర్పించడంతో పాటు ఓటర్ల తుది జాబితా ప్రచురితం కావడంతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం అయినట్లయింది. ఎన్నికల సంఘం త్వరలో షెడ్యూలు వెలువరించే అవకాశం ఉంది.

## కార్నర్ మీటింగ్‌కు అనుమతులున్నాయా?

న్యూఢిల్లీ, జనవరి 12: 'కరూర్‌లో కార్నర్ మీటింగ్‌కు అన్ని రకాల అనుమతులు తీసుకున్నారా? సభ నిర్వహణకు అన్ని రకాల నిబంధనలు పాటించారా? భారీ జనసందోహాన్ని నియంత్రించేందుకు మీ పార్టీ ఎలాంటి జాగ్రత్తలు పాటించింది ? తొక్కిసలాట జరిగిన సమయంలో పార్టీ వలంటీర్లు ఎలాంటి పాత్ర పోషించారు' అంటూ టీవీకే అధ్యక్షుడు విజయ్‌ని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. తొక్కిసలాటలో తన ప్రమేయమేమీ లేదని విజయ్ సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. కరూర్ తొక్కిసలాట కేసులో విజయ్ సోమవారం చెన్నై నుంచి ఉదయం ప్రత్యేక ఫ్లైటులో ఢిల్లీ చేరుకున్నారు. అనంతరం సీబీఐ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. సీబీఐ అధికారులు ఆయన్ను సుమారు ఏడు గంటల పాటు విచారించారు. సాయంత్రం 6:30 గంటల తర్వాత విజయ్ కార్యాలయం నుంచి బయటకు వచ్చారు. విచారణ సమయంలో విజయ్ అధికారులకు పూర్తి సహకారం అందించినట్లు సమాచారం.

## పిఎస్ఎల్‌వి-సి
## 62 ప్రయోగం విఫలం

మొదటి పేజి తరువాయి

దశ ఇంజిన్ ఛాంబర్‌లో ప్రెజర్ అకస్మాత్తుగా పడిపోవడంతో సమస్య తలెత్తిందని తెలిపారు. అంతరాయానికి గల పూర్తి కారణాలను విశ్లేషించి, తదుపరి ప్రకటన చేస్తామని స్పష్టం చేశారు. రాకెట్ కేవలం 'ఈఓఎస్–ఎన్ 1' మాత్రమే కాకుండా భారత్, ఇంగ్లాండ్, థయ్‌లాండ్, బ్రెజిల్, స్పెయిన్, నేపాల్ తదితర దేశాలకు చెందిన మొత్తం 16 చిన్న ఉపగ్రహాలు కూడా మోసుకెళ్లిందని, వాటిని కక్ష్యలోకి ప్రవేశపెట్టే సమయంలో అంతరాయం ఏర్పడిందని వివరించారు. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్(ఎన్ఎస్ఐఎల్) చేపట్టిన 9వ పూర్తిస్థాయి వాణిజ్య మిషన్ ఇదేనని వెల్లడించారు. మరోవైపు పీఎస్ఎల్వీ ప్రయోగంలో భాగంగా మూడో దశలో లోపం తలెత్తడం ఇది రెండోసారి. గతేడాది మే నెలలో జరిగిన పీఎస్ఎల్‌వీ సీ –61 ప్రయోగం కూడా సరిగ్గా ఇదే కారణంతో విఫలమైంది.

# సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ పిటిషన్ వాపస్

హైదరాబాద్, : పోలవరం–నల్లమలసాగర్ అం శంపై రిట్ పిటిషన్ ద్వారా ముందుకు వెళ్లడం ప్రయోజనకరం కాదని, ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సూచించా రు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు రిట్ పిటిషన్ సరైన మార్గంకాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. పోలవరం– నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుకు సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలుచేసిన పిటి షన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ మేరకు సోమవారం సుప్రీంకోర్టు సీజేఐ సూర్యకాంత్ అధికారికంగా ప్రకటించారు. పిటిషన్ ఉపసం హరణ నేపథ్యంలో కేసును డిస్పోజ్డ్ ఆఫ్ చేసినట్టుగా ధర్మాసనం వెల్లడించింది. నల్లమలసాగర్ ప్రాజెక్టుపై తమ వాదనలు, అభ్యంతరాలను వినిపించాలంటే సివిల్ సూట్ దాఖలు చేసుకోవడమే సరైన న్యాయపరమైన మార్గమని సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాల ను పరిష్కరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో నల్లమలసాగర్ అంశం భవిష్యత్‌లో సివిల్ సూట్ రూపంలో మరోసారి కోర్టు ముందుకు వ చ్చే అవకాశాలున్నాయి. రాష్ట్రాల మధ్య ఉండే జల వివాదాలను ఆర్టికల్ 32 కింద రిట్ పిటిషన్‌గా కాకుండా ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ ద్వారానే పరిష్కరించుకోవాలని కోర్టు సూచించిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే కర్ణాటక, మహారాష్ట్రలను కూడా ప్రతివాదులుగా చేర్చుతూ ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్వీ హాజరై వాదనలు వినిపించారు. ఏపీ ప్రభుత్వం అనుమతులు లేకుండానే డీపీఆర్ పనులు చేపడుతోందని, ఇది తెలంగాణ జల ప్రయోజనాలకు విఘాతమని వాదించారు. అయితే, కోర్టు సూచనల మేరకు సాంకేతిక కారణాల దృష్ట్యా ఈ రిట్ పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు ఆయన కోర్టుకు తెలిపారు. ఈ వివాదం కేవలం రెండు తెలు గు రాష్ట్రాలకే పరిమితం కాలేదని ధర్మాసనం అభిప్రాయపడింది. గోదావరి జలాల పంపిణీలో కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు కూ డా సంబంధం ఉన్నందున, వారిని కూడా ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. న్యూఢిల్లీ, జనవరి 12: 'కరూర్‌లో కార్నర్ మీటింగ్‌కు అన్ని రకాల అనుమతులు తీసుకున్నారా? సభ నిర్వహణకు అన్ని రకాల నిబంధనలు పాటించారా? భారీ జనసందోహాన్ని నియంత్రించేందుకు మీ పార్టీ ఎలాంటి జాగ్రత్తలు పాటించింది ? తొక్కిసలాట జరిగిన సమయంలో పార్టీ వలంటీర్లు ఎలాంటి పాత్ర పోషించారు' అంటూ టీవీకే అధ్యక్షుడు విజయ్‌ని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. తొక్కిసలాటలో తన ప్రమేయమేమీ లేదని విజయ్ సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. కరూర్ తొక్కిసలాట కేసులో విజయ్ సోమవారం చెన్నై నుంచి ఉదయం ప్రత్యేక ఫ్లైటులో ఢిల్లీ చేరుకున్నారు. అనంతరం సీబీఐ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. సీబీఐ అధికారులు ఆయన్ను సుమారు ఏడు గంటల పాటు విచారించారు. సాయంత్రం 6:30 గంటల తర్వాత విజయ్ కార్యాలయం నుంచి బయటకు వచ్చారు. విచారణ సమయంలో విజయ్ అధికారులకు పూర్తి సహకారం అందించినట్లు సమాచారం.

# ఇరాన్ ప్రభుత్వం హద్దు మీరుతోంది !

వాషింగ్టన్/టెహ్రాన్: 'ఇరాన్ ప్రభుత్వం హద్దు మీరుతోంది. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న ఇరానీయన్లపై హింసను సహించం. ప్రజా నిరసనల అణచివేతను ఉపేక్షిం' అంటూ తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్‌లో రెండు వారాల నుంచి జరుగుతున్న ఘర్షణల్లో 500 మందికి పైగా మృతిచెందడం, 10 వేల మంది పౌరులను అదుపులోకి తీసుకోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్‌వ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలు నిలిపేవడాన్ని ఆయన తప్పుబట్టారు. ఆ దేశంలో ఇంటర్నెట్ సేవలను పునరుద్ధరించేందుకు అవసరమైతే తానే స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌తోనైనా మాట్లాడతానని చెప్పుకొచ్చారు. స్టార్‌లింక్ శాటిలైట్ నెట్‌వర్క్‌ను వినియోగించైనా అక్కడి ప్రజలకు కమ్యూనికేషన్ సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారుఅవసరమైతే తాము ఇరాన్‌లో సైనిక చర్యకు దిగుతామని సంకేతాలిచ్చారు. తాము ఇప్పటికే ఇరాన్ ప్రతిపక్ష నాయకులతో కూడా తాను టచ్‌లో ఉన్నానని తెలిపారు. మరోవైపు ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఖెర్ ఖలీబాఫ్ స్పందిస్తూ.. అమెరికా ఏదైనా తప్పుడు నిర్ణయం తీసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మరోవైపు దేశవ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలు వెల్లువెత్తుతున్న వేళ.. ఇరాన్ ప్రభుత్వం రివర్స్ డ్రామా షురూ చేసింది. తాజాగా ప్రభుత్వానికి మద్దతుదారులంటూ లక్షలాది మందిని కూడగట్టింది. వీరంతా టెహ్రాన్‌లోని ఓ ప్రధాని కూడలి వద్దకు వచ్చి ప్రభుత్వానికి అనుకూలమైన నినాదాలు ఇచ్చారు. వారిలో ప్రభుత్వ పెద్దలు కూడా ఉండటం గమనార్హం. వెలుగులోకి అణచివేతఇరాన్ పౌరుల అణచివేత విషయంలో తాజాగా ఓ కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. దేశ్యాప్తంగా సుమారు 50 వేల 'స్టార్‌లింక్ల సాంకేతికత ద్వారా తాము సాయుధ బలగాల నుంచి ఎదుర్కొంటున్న ఇబ్బందులను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఈ చివరి అవకాశాన్ని కూడా దెబ్బతీసేందుకు ఇరాన్ ప్రభుత్వం 'కిల్ స్విచ్ ఆన్ల అనే అత్యాధునిక సాంకేతికత వినియోగిస్తోందని కొన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు వార్తలు ప్రసారం చేస్తున్నాయి. మరోవైపు అత్యంత ఖరీదైన, మిలిటరీ స్థాయి 'జామింగ్ పరికాలు' వినియోగించే స్థాయికి ఇరాన్‌కు లేదని, ఆ సాంకేతికతను రష్యానే అందించి ఉండవచ్చని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ జామింగ్ కారణంగా స్టార్‌లింక్ సిగ్నల్స్ 80 శాతానికి పైగా తగ్గిపోయాయని పేర్కొంటున్నారు.

## ఆదాయం మిన్న.. అభివృద్ధి సున్నా!



అయిజ, జనవరి 12 : జోగులాంబ గద్వాల జిల్లా ఆయిజ మునిసిపాలిటీ జిల్లాలోనే రెండవ పెద్ద మున్సిపాలిటీ. మూడు రాష్ట్రాలకు(కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ) కేంద్ర బిందువుగా ఉన్నదని, 100 గ్రామాలకు పైగా వ్యాపార కేంద్రంగా విరాజిల్లుతున్నది పేరున్నది. రోజుకు వందల బస్సులు పైగానే తిరుగుతున్నా, లక్షల పైగానే ఆదాయం వస్తున్నా అభివృద్ధి మాత్రం శూన్యమని ప్రజలు అనుకుంటున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు బస్టాండ్ ప్రాగణమంతా చెరువును తలపిస్తుందని, వర్షం వచ్చిందంటే ప్రయాణికులు నిలబడడానికి కూడా స్థలం ఉండదని ప్రజలనుకుంటున్నారు. ఎప్పుడో సుమారు 35 ఏళ్ల క్రితం అప్పటి జనాభాను దృష్టిలో ఉంచుకొని నిర్మించిన ప్రాంగణం. ఇప్పుడు చాలడం లేదని జనాభా పెరుగుతున్న కొద్దీ ప్రయాణం సౌకర్యాలు కూడా పెరుగుతున్నాయి. బస్సులకు ప్లాట్ఫారం లేక ఎగుడు దిగుడు ప్లాట్ఫారంతో బస్సులో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, ఇంత ఆదాయం వస్తున్న బస్టాండ్ గురించి పట్టించుకునే నాథుడు లేదని ప్రయాణికులు వాపోతున్నారు. మూడు రాష్ట్రాలకు మధ్య కేంద్రంగా ఉన్న అయిజ బస్టాండ్ దుస్థితి ఇది. దీనికి తోడు బస్సులే ఇబ్బంది పడుతుశీటే బస్సు ప్రాంగణం ముఖద్వారాం దగ్గర ప్రైవేట్ వాహనాలు, ఆటోలు, జీపుల జోరు అడ్డగోలుగా నిలపడం వల్ల బస్సు రాకపోకులకు ఇబ్బందులు కలుగుతున్నాయని,ఎన్నో ప్రమాదాలు కూడా సంభవించాయని అనుకుంటున్నారుఇంత జరుగుతున్న అధికార యంత్రాంగం నిమ్మకు నిరేత్తినట్టుగా వ్యవహరించడం శోచనీయంగా ఉందని అనుకుంటున్నారు. ఆదాయం ఉన్నా పల్లెలకు గానీ పట్టణాలకు గాని అరకొర బస్సులతోనే నెట్టుకొస్తున్నదని, బస్సుల సౌకర్యం పెంచాలని ప్రయాణికులు అనుకుంటున్నారు. బస్సు వచ్చిందంటే చాలు సీట్ల కోసం ముందు వెనుక చూసుకోకుండా కుస్తీ కోసం పోటీ పడుతున్నట్టుగా ఎగబడుతున్నారుదీనికి కారణం అరకొర బస్సుల సౌకర్యమేనని, ఆదాయంను బట్టి బస్సులు సౌకర్యాలు పెంచితే బాగుంటుందని, ఆదాయం కూడా పెరుగుతుందని ప్రయాణికులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు .ఎంతో మంది నాయకులు, పాలకులు తమ రాజకీయ స్వలాభాల కొరకు అయిజను వాడుకున్నారు కానీ బస్టాండ్ గూర్చి ఆలోచించక పోవడం శోచనీయమని అయిజ వాసులు ఆవేదన చెందుతున్నారు. ఏది ఏమైనా అభివృద్ధి చెందుతున్న అయిజకు నూతన బస్సు ప్రాంగణం నిర్మిస్తే అయిజ అభివృద్ధి చెందుతుందని ఆర్టీసీకి ఆదాయం పెరుగుతుందని పట్టణ వాసులు అనుకుంటున్నారఅరకొర సౌకర్యాలతో ఇబ్బందులు పడుతున్నామఅయిజ దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన బస్టాండ్ అరకొర సౌకర్యాలతో ఇబ్బందులు పడుతున్నాము. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంత మంది పాలకులు మారినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అనే విదంగా ఉన్నది. ప్రస్తుత ప్రభుత్వమైనా నూతన భవనానికి మంజూరి చేస్తే భాగుంటుందని అన్నారు.

# జిల్లాల పునర్విభజనకు కమిషన్

మొదటి పేజి తరువాయి

ఎప్పుడొచ్చేవి.. నేను వచ్చాక ఎలా వస్తున్నాయో గమనించాలి. ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం పెట్టి ఇక్కడికి వచ్చాను. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా ఇవ్వాలని నిర్ణయించాం. మీ ఆరోగ్య భద్రత పథకంపైనా చర్చిస్తున్నాం. గతంలో బకాయిలకు సంబంధించి నెలకు రూ.200 కోట్లు ఇచ్చేవారు కాదు.. ఇప్పుడు రూ.750 కోట్లు ఇస్తున్నాం. ప్రభుత్వోద్యోగులకు రూ.12 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి బకాయిల చెల్లింపు పెంచుతాం. ఆదాయం పెంచుకోవడానికి పన్నులు పెంచాల్సిన అవసరం లేదు. జీఎస్టీ, ఎక్సైజ్, ఇసుక, భూమి తదితరాల్లో అవకతవకలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టాలి. నగరాల్లో ఇంటి పన్ను సరిగ్గా వసూలు చేస్తే ఆర్థిక పరిస్థితే మారుతుంది. దేశంలోనే ఆదర్శంగా ఉండేలా టీజీఓలు హైదరాబాద్‌లో కార్యాలయం నిర్మించుకోవాటీజీఓ డైరీని ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో సహదేవ్, ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాసరావు, శ్యామ్, ఠాకూర్, అనిల్‌కుమార్ యాదఎఉద్యోగులే ప్రభుత్వ సారథులు.. వారధగత ప్రభుత్వం పదవీ విరమణ వయసు పెంచడం వల్ల ఉద్యోగులకు చెల్లించని రూ.11 వేల కోట్ల భారాన్ని మాకు ఇచ్చి వెళ్లారు. కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు రూ.42 వేల కోట్లు.. సింగరేణి, విద్యుత్తుశాఖ.. ఇలా మొత్తం 1.11 లక్షల కోట్ల బకాయిలు.. వీటికి బ్యాంకు రుణాలు అదనం. అందుకే అసెంబ్లీలో శ్వేతపత్రం ప్రవేశపెట్టాం. ప్రభుత్వం నడవాలంటే ప్రతి నెలా రూ.30 వేల కోట్లు అవసరం. కొన్ని పథకాలను పక్కనబెట్టినా రూ.22,500 కోట్ల ఖర్చు ఉంటుంది. ఆదాయం మాత్రం రూ.18 వేల కోట్లే. ప్రభుత్వంలో ఉన్న 200 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరు. 10.50 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులే నడిపిస్తారు. ఈ సర్కారు వచ్చిన తర్వాత మారింది కేవలం 15 మంది మంత్రులే. ఉద్యోగులు అప్పటివారే ఉన్నారు. వారే ప్రభుత్వ సారథులు, వారధులు. వారి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యమిస్తాం. 'అంతులేని కథ' సినిమాలా నా పరిస్థితి. ముఖ్యమంత్రి అయిన రెండేళ్లలో ఒక్కరోజు కూడా నేను సెలవు తీసుకోలేదు. నేను చిన్నప్పుడు అంతులేని కథ సినిమా చూశా. అందులో జయప్రద కుటుంబ బాధ్యతల కారణంగా తన ఆనందాన్ని పక్కనపెట్టి కష్టపడుతూనే ఉంటుంది. నేను కూడా సీఎం పదవి వస్తే సంతోషంగా ఉండొచ్చని అనుకున్నా. ఇప్పుడు మరింత బాధ్యత పెరిగింది. అంతకుముందు పార్టీ అధ్యక్షుడిగా 12 గంటలు పనిచేస్తే చాలు. ఇప్పుడు 18 గంటలు పనిచేసినా సమయం సరిపోవడం లేదు" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్, కోశాధికారి సహదేవ్, సహాధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారఎడ్యుకేషన్ కిట్ నాణ్యతలో రాజీ పడొద్దు: సీఎం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించనున్న 22 వస్తువులతో కూడిన ఎడ్యుకేషన్ కిట్ల నాణ్యతలో రాజీపడొద్దని, ఇందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కేంద్రీకృత, లోకల్ ప్రొక్యూర్‌మెంట్ విధానంలో సమీకరించే వస్తువులపై సమగ్ర అధ్యయనం చేయాలన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు కిట్‌లు అందించేలా చూడాలన్నారు. సోమవారమిక్కడ తన నివాసంలో సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల విద్యార్థులకు అందించే వస్తువుల ప్రొక్యూర్‌మెంట్‌పైనై, షూస్, బ్యాగ్, నోట్‌బుక్స్ ఇతర వస్తువులు కిట్‌లో ఉంటాయి. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులపై వెంటనే పూర్తి వివరాలు అందించాలి" అని అధికారులను ఆదేశించారు. సమీక్షలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, వేంనరేందర్‌రెడ్డి, సంక్షేమశాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి ఘోష్, సీఎం కార్యదర్శులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జిల్లాల జోలికొస్తే.. అగ్గిపుట్టిస్తాం

మొదటి పేజి తరువాయి

రేవంత్‌రెడ్డి నిజాయతీగల మోసగాడని, ఇది ప్రతి ఒక్కరు గమనించవలసిన అవసరం ఉందన్నారు. 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి గద్దెనెక్కి కూర్చున్నారని విమర్శించారరేవంత్‌రెడ్డి పండపెట్టి తొక్కుతా అని అంటుంటారని అయితే.. రైతుబంధు మూ డు పంటలకు ఇస్తానని చెప్పి ఇవ్వకుండా రైతన్నను పండబెట్టి తొక్కారని విమర్శించారు. ఎప్పుడు ఇస్తున్నాడో ఎప్పుడు ముంచుతున్నాడో తెలియని పరిస్థితి నెలకొంది అన్నారు. ఇక్కడికి వచ్చినప్పుడల్లా పాలమూరు బిడ్డను అభివృద్ధి చేస్తాను అని చెబుతున్న రేవంత్ రెడ్డి 10% మిగిలిపోయిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందు కు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. రూ.30 వేల కోట్లను ఖర్చు చేసి 14 లక్షల ఎకరాలకు సాగునీరు అం దించాలని లక్ష్యంతో మాజీ సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారుబూతులు మాట్లాడడంలో రేవంత్ రెడ్డిని మించిన వారు ఎవరు లేరని అనుకుంటారని ఆయన ఒక్క భాషలో మాట్లాడితే నాలుగు భాషల్లో మాట్లాడే తెలివితేటలు తమకు ఉన్నాయని సమాజంలో గౌరవమర్యాదలతో అందరి మన్ననలు పొందాలని లక్ష్యంతో అలా మాట్లాడడం లేదని తెలిపారు. ఈ నెల 17వ తేదీన ఏ మొహం పెట్టుకొని పాలమూరుకు వస్తారని ఆయన చేసింది ఏంటో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారనార్లాపూర్, ఏదుల, కరువేనా, వట్టెం, ఉదండాపూర్ రిజర్వాయర్‌లలో 90 శాతం పనులను పూర్తిచేశామని, ఏనుగు బయటికి వెళ్ళింది కేవలం తోకనే మిగిలింది అనే రీతిలో ప్రస్తుతం ఈ ప్రాజెక్టు పనులు ఉన్నా యని అవి కూడా ఈ ప్రభుత్వం పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉందని ప్రశ్నించారు. కాంగ్రెస్ వాళ్లు కల్యాణ లక్ష్మి పథకం కింద బంగారం ఇచ్చే మనుషులుకాదని ఉన్న పుస్తెలతాడు కూడా ఎత్తుకెళ్లే వారిని కేటీఆర్ విమర్శించారు. చదువుకునే ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తానన్న సీఎం లూటీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యా భరోసా కార్డులను అందిస్తానన్నారని, రూ12,500 కోట్ల ఫీజులు కాలేజీలకు చెల్లించాల్సి ఉందన్నారు. శాస్త్రీయంగా జిల్లాలు ఏర్పాటు చేశఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను ఐదు జిల్లాలుగా తాము శాస్త్రీయంగా ఏర్పాటు చేశామని.. శాస్త్రీయంగా జరగలేదంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెపుతున్నారని ఇప్పుడు నారాయణపేట, జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలను తొలగిస్తామనడం ఎంతవరకు సమంజసం అని కేటీఆర్ ప్రశ్నించారు. ఏ ఒక్క జిల్లాను తొలగిస్తామని ప్రయత్నం చేసినా బీఆర్ఎస్ అగ్నిని రాజేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పలువురు వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారకార్యక్రమంలో మాజీ మంత్రులు డాక్టర్ సీ లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, డాక్టర్ వి శ్రీనివాస్‌గౌడ్, ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మర్రి జనార్దన్‌రెడ్డి, అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఇంతియాజ్ ఇసాక్, అల్లిపురం వెంకటేశ్వరరెడ్డి, కోడుగల్ యాదయ్య, శివరాజ్, రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రణామ్ కార్యక్రమం ద్వారా వృద్ధులను ఆదుకుంటాం


**హనుమకొండలో ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభం - వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి**

హనుమకొండ ప్రతినిధి,12 జనవరి, తరంగాలు:ప్రణామ్ కార్యక్రమం ద్వారా వయోవృద్ధులను ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభించిన ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ ప్రజాభవన్ నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసిన ప్రణామ్ డే కేర్ సెంటర్లను సీఎం వర్చువల్‌గా ప్రారంభించాంఇందులో భాగంగా హనుమకొండ జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ శాఖ ఆవరణలో ఏర్పాటు చేసిన వర్చువల్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే మరియు రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్ పాల్గొన్నారు. ముందుగా వారిని రెడ్ క్రాస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు ఘనంగా స్వాగతించారఈ





సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుండి 15 శాతం వరకు కోత విధించేలా బిల్లును బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యత లేని వారికి సమాజం పట్ల బాధ్యత ఎలా ఉంటుందంటూ ఆయన ప్రశ్నించారఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్లను సీఎం వర్చువల్‌గా ప్రారంభించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ఈ కేంద్రం హనుమకొండలో ప్రారంభం కావడం గర్వకారణమని తెలిపారజిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్ మాట్లాడుతూ, 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఉచిత వైద్య సేవలు, చెస్, క్యారమ్ వంటి ఆటల సౌకర్యాలు కల్పించడం ద్వారా వారు తమ సమయాన్ని సార్థకంగా గడిపేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రక్తదానం మరియు సేవా కార్యక్రమాల్లో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలుస్తున్న హనుమకొండ రెడ్ క్రాస్ పాలకవర్గాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారఅనంతరం స్వామి వివేకానంద జయంతి -- జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువత లక్ష్యసాధనలో స్వామి వివేకానందుని మార్గాన్ని అనుసరించాలని రెడ్ క్రాస్ చైర్మన్ పిలుపునిచ్చారముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలఇదే సందర్భంగా ట్రాన్స్‌జెండర్‌లను సమాజంలో సమానంగా చూడాలనే ఉద్దేశంతో, మునిసిపల్ మరియు కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్‌లను కోఆప్షన్ సభ్యులుగా తీసుకునే నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ట్రాన్స్‌జెండర్ సంఘం తరఫున అభినందించారు. ఈ నిర్ణయం ట్రాన్స్‌జెండర్‌ల సామాజిక సాధికారతకు మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్ సంఘం సలహాదారుడు మరియు రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు సంఘం తరఫున ముఖ్యమంత్రికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమండా. పి. విజయచందర్ రెడ్డి (చైర్మన్), బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి)ఇ.వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు)జిల్లా పాలకవర్గ సభ్యులు: పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బిల్ల రమణ రెడ్డి, బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి జె. జయంతి, వృద్ధులు డి. సాంబమూర్తి, కుక్కల సమ్మయ్య, కె. వీరభద్ర రెడ్డి, డా. పి.వి. శ్రీనివాస్ రావు, సిద్ధోజు విద్యా సాగర్, శ్రీపాద సుధాకర్ రావు,పి. సరళ, టి. శోభా కుమారి, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# యువత క్రీడా ప్రతిభకు సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశం

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కలెక్టర్**

వరంగల్ ప్రతినిధి, జనవరి 12, తరంగాలు:


యువత తమ క్రీడా ప్రతిభను కనబరచడానికి సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశమని ఈ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.సోమవారం ఖిలా వరంగల్ లోని ఖుష్ మహల్ వద్ద సీఎం కప్ రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించగా, ర్యాలీ నూతనంగా నిర్మిస్తున్న ఐడిఓసి కలెక్టరేట్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు నివాళులు అర్పించారు. యువత లక్ష్య సాధనలో స్వామి వివేకానందుని మార్గాన్ని అనుసరించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూరల్




నుండి గ్లోబల్ ఛాంపియన్ నినాదంతో గ్రామీణ స్థాయి క్రీడాకారులలో ప్రతిభను వెలికి తీయడం కోసం సీఎం కప్ రెండవ ఎడిషన్ సరైన వేదిక అని ఈ అవకాశాన్ని గ్రామీణ, మండల, జిల్లా స్థాయి యువత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ క్రీడాపోటీలకు సంబంధించిన అవగాహన కల్పించడానికి జిల్లా కేంద్రం తో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సీఎం కప్ టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శాట్స్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ స్థాయిల్లో మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుందని,ఈ నెల 17 వ తేదీ నుంచి 22 వరకు గ్రామ స్థాయిలో, 28 నుంచి 31 వ తేదీ వరకు వరకు మండల స్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 19 నుంచి 26 వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరగనున్నాయని తెలిపారు. జిల్లా నుండి క్రీడాకారులు అధికంగా పతకాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమా దామోదర్ యాదవ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, జిల్లా యువజన క్రీడ అధికారి అనిల్ , డిపిఆర్ఓ ఆయూబ్ అలీ, జిల్లా పశు సంవర్ధక అధికారి బాలకృష్ణ, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి కైలాష్ యాదవ్ , 4వ బెటాలియన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, సుధాకర్, కార్యదర్శి కైలాష్ యాదవ్, జిల్లా క్రీడల అధ్యక్ష కార్యదర్శులు, ఇతర అధికారులు, పీడీలు, పిఈటి లు , కోచ్ లు , తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి..

**జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి.**



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, జనవరి. 12, తరంగాలు:సోమవారం రోజున కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కార్యాలయం ముందు తెలంగాణ మున్సి పల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు.) మున్సిపాలిటీ కార్మికుల మండల అధ్యక్షులు జాటోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి. జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ కార్మికులకు చెల్లించడంలో జాతీయం ఎందుకని అన్నారు.ప్రతి నెల నెల వేతనాలు చెల్లించకపోవడం వల్ల. గత నాలుగు నెలలుగా వేతనాలు రాక మున్సిపాలిటీ కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ కార్మికులు పండుగ ముందు పస్తులు ఉండవలసి వస్తుందని తక్షణమే సంబంధిత అధికారులు ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని, కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కట్టవుతున్న ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లేకపోవడం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులకు పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు జీవిత బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించి, కార్మికులకు తక్షణం పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో ఎండి అక్బర్ వల్లందాస్ అనిల్ వీరన్న కృష్ణ సుంచు రవి తాటి వెంకన్న కె ప్రమోద్ లింగాడపు యాకయ్య దుర్గం మరియమ్మ సత్యమ్మ కొంగర కవిత తేళ్ల సుజాత యాకమ్మ లక్ష్మి అశోక్ ఈదునూరి ప్రభాకర్ బి వీరన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మన దేశానికి దిక్సూచి స్వామి వివేకానంద - పర్వతగిరి రామకృష్ణ సేవా సమితి



పర్వతగిరి,తరంగాలు (జనవరి 12):- రామకృష్ణ సేవా సమితి పర్వతగిరి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్, తురకల సోమవారం సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్,కల్లెడ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా విచ్చేసి స్వామి వారి చిత్రపటానికి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. యువతకు స్వామి వివేకానంద ఆదర్శనీయుడని గుర్తు చేశారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి పర్వతగిరి ఆధ్వర్యంలో పుస్తక విక్రయం కొరకు రూమును ప్రారంభించారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి పర్వతగిరి శాఖ ను ప్రారంభించి పది సంవత్సరాలు అయిందని, గత పది సంవత్సరాల నుండి పర్వతగిరి మండలంలో వివిధ సేవా కార్యక్రమాలు బ్లడ్ డొనేషన్ క్యాంప్స్, బాల సంస్కార్ ప్రోగ్రాం,విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు మండల స్థాయిలో,గ్రామస్థాయిలో నిర్వహించామని సేవాసమితి బాధ్యులు గుర్తు చేశారు. యువతలలో ఆత్మస్థైర్యం పెంపొందించడానికి యువజన సమ్మేళనాలను కూడా నిర్వహించామని అన్నారు. అనంతరం ప్రజా నాయకులు మాట్లాడుతూ..స్వామి వివేకానంద రాబోయే వేయి సంవత్సరాలు భారతజాతికి మరియు యువతీయువకులకు దిశానిర్దేశం చేసిన దిక్సూచి, మన అందరి సింహ స్వప్నం, సనాతన ధర్మ పరిరక్షకుడనీ,అఖండ భారత అధినేత స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవం లో పాల్గొనడం మన అందరి అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జనార్ధన్, రామకృష్ణ సేవా సమితి బాధ్యులు వేణుగోపాల్, అజయ్,దయాకర్, రాకేష్,కుమార స్వామి,రాజు,దేవేందర్,శ్యామ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీసే పతంగుల మాంజా వద్దు దారం ముద్దు

**సంక్రాంతి పండుగ మన ఇండ్లలో ఆనందాన్ని నింపాలి విషాదం కాదు! -డాక్టర్ అనితా రెడ్డి**

హన్మకొండ ప్రతినిధి, జనవరి 12,తరంగాలు :సంక్రాంతి పండుగ మన ఇంట్లో ఆనందం నింపాలి కానీ విషాదం కాదు అని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్. ఎస్. ఎస్. విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ రాధిక ఆద్వర్యంలో విశ్వ విద్యాలయం ప్రాంగణం, కే. యు రోడ్డు లోని ఏకశిలా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు ప్రాణాలు తీసే పతంగుల మాంజా వద్దు దారం ముద్దు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా అనురాగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పతంగుల ఆటలో విద్యుత్ వైర్ల దగ్గర బిల్డింగ్స్ పైన పిల్లలు జాగ్రత్తగా ఉండాలని,తల్లిదండ్రుల పర్యవేక్షణే పిల్లల భద్రత అని అన్నారు.ప్రాణాలు తీసే పతంగుల మాంజా వాడవద్దని దారాలతో పతంగులు ఎగుర వేయాలని, మాంజా వాడడం చట్టరీత్యా నేరం అని, మనం వాడక పోవడమేకాక ఇతరులు వాడినా 100 కి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని అన్నారు. మాంజా వాడకం ఎందరి ప్రాణాలనో తీసిందని అన్నారు.మనం చేసుకునే పండుగ మనకు ఇతరులకు సంతోషాన్ని అందించాలని, మన సంస్కృతి



సంప్రదాయాల విలువ పెంచే విధంగా మనం జరుపుకోవాలని ఇతరులకు బాధను పెంచే విధంగా ఉండకూడదని అన్నారు. అనంతరం మాంజా వల్ల కలిగే ఇబ్బందులను తెలిపే పోస్టర్లు అతిథులతో ఆవిష్కరించారు అనంతరం పిల్లలకు పతంగులను దారాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ ఆఫీసర్ రాధిక, ప్రిన్సిపాల్ శైలజా రెడ్డి, శ్యామ్, ఉపెందర్ రెడ్డి , ఎన్. ఎస్. ఎస్ విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# 18 ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు వేలాది గా తరలి రండి

**గోడపత్రిక ఆవిష్కరణ చేసినా నాయకులు**


**సిపిఐ జనగామ జిల్లా కార్యవర్గ సభ్యులు జువారి రమేష్**

జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 12,(తరంగాలు):భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఛలో ఖమ్మం బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి రమేష్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ అనేక త్యాగాలు చేసి ప్రజలకు హక్కులను సాధించి పెట్టింది.నగరంలో పేద ప్రజల కోసం వందల ఎకరాల ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసి పట్టాలు ఇప్పించడం కోసం రాజీలేని పోరాటాలు చేసి లక్ష మంది ప్రజలకు భూమి పై చట్ట బద్ధమైన హక్కు కల్పించిందిఇంతటి చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మం లో జరిగే బహిరంగ సభకు వేలాది గా తరలి వచ్చి విజయవంతం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారుప్రజా పోరాటాలకు కేరాఫ్ అడ్రస్ గా ఎర్రజెండా తప్ప మరొకటి లేదని అన్నారు.పాలకులకు పేద ప్రజలపై చిత్తశుద్ధి లేకపోవడం వలన ఆశించిన మార్పు అభివృద్ధి జరగలేదు. ఈ నేపథ్యంలశ్రమనే నమ్ముకుని బతుకుతున్న కార్మిక వర్గానికి




నాయకత్వం వహిస్తూ యాజమాన్యాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి ప్రజల కోసమే నిలిచిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారవిద్యార్థుల నుండి మొదలుకొని అనేక యువజన, మహిళ, రైతు, బుద్ధి జీవుల హక్కుల కోసం సంఘాలను నెలకొల్పి వారి సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఎనలేని కృషి చేసిందని అన్నారు అందుకోసం ఈ నెల 18న ఖమ్మంలో జరుగుతున్న బహిరంగ సభకు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పెండ్యాల సమ్మయ్య అన్నెపు విష్ణు ఎండీ యాకుబ్ పాషా మంద బుచ్చయ్య బుల్లె దూడయ్య ఎండి జాఫర్ అన్నెపు అజయ్ బుల్లె లింగయ్య నియోజకవర్గ నాయకులు మునిగల భిక్షపతి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి




కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి. 12, తరంగాలు:కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందుని జీవితం, తత్వాలు, యువతకు ఆయన ఇచ్చిన సందేశాల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. విద్య, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని స్వామి వివేకానందునికి ఘనంగా నివాళు లర్పించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
మంగళవారం 13-1-2026

# సాగు ఖర్చులు తగ్గుతూ రైతులకు ఆదాయం పెరగాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల**

**రైతులు అవసరం మేరకే యూరియా వినియోగించాలి**

**భూసారం కాపాడుకోవడం ప్రతి రైతు బాధ్యత**

**చింతగుర్తి గ్రామంలో బేయర్స్ కంపెనీ వ్యవసాయ డ్రోన్ లను ప్రారంభించిన మంత్రి తుమ్మల**





ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 12 తరంగాలు : సాగు ఖర్చులు తగ్గుతూ ఆదాయం పెరిగేలా నూతన పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి, సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో బేయర్స్ కంపెనీ వ్యవసాయ డ్రోన్ లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయ డ్రోన్ వినియోగించి పురుగుల మందులు మోతాదులో మాత్రమే చల్లడం ద్వారా భూసారం పెరుగుతుందని, యూరియా వినియోగం తగ్గుతుందని పంటల దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. కెమికల్స్ ఉన్న ఎరువులు వాడకం అధికం కావడం వల్ల పురుగుల మందులు అవసరం ఉంటుందని, రైతులు క్రమ పద్ధతిలో సహజ పద్ధతులలో సాగు చేయడం వైపు దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. బోగస్ కంపెనీలు హెచ్.డి. విత్తనాల పేరిట నకిలీ విత్తనాలు రైతులకు అందించడం వల్ల చాలా నష్టపోతున్నారని మంత్రి తెలిపారు. వ్యవసాయ డ్రోన్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు శిక్షణ అందించి, వారికి సబ్సిడీపై అందించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని అన్నారు. శాటిలైట్ వినియోగించుకుంటూ తెగులు ఎక్కడ ఉందో గుర్తించి అక్కడ మాత్రమే పురుగుల మందు వినియోగించేలా పైలెట్ ప్రాజెక్టు అగ్రి వాస్ కంపెనీతో అమలు చేస్తున్నామని అన్నారు. మన పంట పొలాల ఆరోగ్య పరిస్థితిల గురించి రైతులు తెలుసుకోవాలని అన్నారు. సాయిల్ టెస్టింగ్ రికార్డులను అప్ డేట్ చేస్తూ ప్రతి రైతుకు వివరాలు అందించే విధానం ప్రవేశపెడుతున్నామని అన్నారు. రైతులు వ్యవసాయ ఖర్చులు తగ్గించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పంట నాట్లు వేయడం, పురుగుల మందు చల్లడం వంటి అనేక రకాలుగా వ్యవసాయ డ్రోన్ వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు అధికంగా యూరియా వాడితే పంట పండే శక్తి భూమి కోల్పోతుందని, దీనిని రైతులు దృష్టిలో ఉంచుకోవాలని, ప్రతి రైతు తమ భూమి యొక్క ఆరోగ్య పరిస్థితి మెరుగు పర్చుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని, కొంతమంది రైతులు ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల యూరియా వినియోగిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇదే పద్ధతి కొనసాగిస్తే భవిష్యత్తులో ఆ భూములలో గడ్డి కూడా మొలవదని, రైతులను నాశనం చేసే రాజకీయాలు మనకు అవసరం లేదని అన్నారు. ఎరువుల ధరలు క్రమబద్ధీకరణ ఉండాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగిందని, కాంప్లెక్స్ ధర 1800,యూరియా ధర 260 ఉండటంతో అధికంగా యూరియా వాడటం జరుగుతుందని అన్నారు. రైతులు యూరియా అవసరానికి మించి వినియోగించకుండా అధికారులు ఎప్పటి కప్పుడు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. మన దగ్గర చిన్న, సన్నకారు రైతులే అధికంగా ఉంటారని, వారికి అనుగుణంగా వ్యవసాయ సాంకేతికత వచ్చే విధంగా కంపెనీలు కృషి చేయాలని మంత్రి తెలిపారు. వరి, పత్తి, మిర్చి పంటల సాగులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో కొనసాగుతుందని, భవిష్యత్తులో మన భూమి భూసారం కోల్పోకుండా కాపాడుకుంటూ వ్యవసాయం కొనసాగించాలని మంత్రి పేర్కొన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా పంట దిగుబడులు పెరుగుతున్నాయని అన్నారు. వ్యవసాయ సాగులో యూరియా, పురుగుల మందు వాడకం చాలా తగ్గించాలని అదనపు కలెక్టర్ సూచించారు. డ్రోన్ ల ద్వారా వ్యవసాయ రంగంలో ఎటువంటి లాభాలు ఉంటాయి అనే అంశాలను రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రోన్ వినియోగం ద్వారా కూలీల కొరత సమస్య తగ్గుతుందని, ఎంత అవసరమో అంతే యూరియా పొలాల్లో వాడటం వల్ల మన భూముల సారం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, చింతగుర్తి సర్పంచ్ ప్రియాంక, బైయర్ కంపెనీ ప్రతినిధులు నాయుడు, శివానంద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

---

## బొల్లికుంట వాగ్దేవి కళాశాల వద్ద ఎస్టి కళాశాల బాయ్స్ హాస్టల్ ను ప్రారంభించాలి

**ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**



వరంగల్ ప్రతినిధి, జనవరి 12,తరంగాలు :ఐక్య విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, ఏ ఐ ఎఫ్ డి ఎస్, ఏ బి ఎస్ ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో గ్రీవెన్స్ లోని కలెక్టర్ డాక్టర్ సత్య శారద కు వినతిపత్రం అందజేయడం జరిగింది.అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్, ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్, ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొట్ల నరేష్ లు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని సంగెం మండలంలో ఉన్నటువంటి ఎస్టి గిరిజన వసతి గృహం కళాశాల హాస్టల్లో విద్యార్థులు లేరని, దానిని మూసివేసి అక్కడి నుండి బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల వద్ద హాస్టల్ నిర్మించాలని అధికారులు ఆదేశించినప్పటికీ సంవత్సరాలు గడుస్తున్న కొద్దీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు కానీ హాస్టల్ ను ప్రారంభించడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల వద్ద వేలాది మంది విద్యార్థులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి వివిధ రకాల విద్యను అభ్యసిస్తు రూములలో ఉంటూ కిరాయిలు కట్టుకోలేని పరిస్థితి ఉందన్నారు.కావున విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ విద్యార్థులకు కనీసం వసతి గృహాలను నిర్మించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే హాస్టల్ నిర్మాణానికి పూనుకోవాలని అన్నారు.లేనియెడల ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని అన్నారు

---

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**





వరంగల్ ప్రతినిధి, జనవరి 12,తరంగాలు : యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. సోమవారం సాయంత్రం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిఎస్ రామకృష్ణారావు హైదరాబాదు నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతుందని అన్నారు. జిల్లాల వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ, నిర్మాణ పనులు, తదితర అంశాలపై జిల్లాల వారీగా కలెక్టర్లతో సమీక్షించారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు.అంతకుముందు సిఎస్ రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులలో పాల్గొనబోయే అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. తగినంత మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారో లేదా పరిశీలన చేసుకోవాలని సూచించారు. సిబ్బంది, సామగ్రి సమకూర్చుకోవాలని పేర్కొన్నారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి బృందాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేందుకు పర్యవేక్షణ కు నోడల్ అధికారులను నియమించాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లాల వారీగా కలెక్టర్లను పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫోటో ఎలక్టరోల్స్ జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాల వివరాలను సిఎస్ కు జిల్లాల వారీగా కలెక్టర్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, వరంగల్ నర్సంపేట ఆర్డిఓ లు సుమ,ఉమారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపల్ కమిషనర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

---

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ టీవీ యాంకర్ సుమ కనకాల

వరంగల్ ప్రతినిధి, జనవరి 12,తరంగాలు : వరంగల్ లో ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి అమ్మవారిని ప్రముఖ టీవీ యాంకర్ సుమ కనకాల దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.పూజానంతరం అర్చకులు అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి మహాదాశీర్వచనం నిర్వహించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, మయూరి రామేశ్వర్ రావు, ఓరుగంటి పూర్ణచందర్, సూపరింటెండెంట్ క్రాంతి కుమార్ తదితరులు వున్నారు.ఈ సందర్భంగా దర్శనమునకు వచ్చిన భక్తులు సుమతో సెల్ఫీలు దిగుటకు ఎగబడ్డారు.





---

## బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా రాయపురపు కుమారస్వామి

**బీజేపీ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తా**



వరంగల్ ప్రతినిధి, జనవరి 12,తరంగాలు : వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన రాయపురపు కుమారస్వామిని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాయపురపు కుమారస్వామి మాట్లాడుతూ నా మీద నమ్మకం , విశ్వాసంతో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా నాకు బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ కు, దానికోసం సపోర్ట్ చేసిన నా రాజకీయ గురువు మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు కు, యువ నాయకులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ కు, వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ టి రాజేశ్వరరావు కు, కొండేటి శ్రీధర్ కు, ఆరూరి రమేష్ కు, మార్తినేని ధర్మారావు కు, మల్లాది తిరుపతి రెడ్డి తో పాటు బీజేపీ జిల్లా, మండల నాయకులకు నా తోటి కార్యకర్తలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నా బాధ్యతకు తగినట్లు జిల్లా లో పార్టీ బలోపేతానికి సంస్థాగత నిర్మాణంలో, పార్టీ అభివృద్ధిలో పార్టీ పిలుపు, సూచనల మేరకు పూర్తి విశ్వాసంతో, క్రమశిక్షణతో మరియు అంకితభావంతో పనిచేస్తానని తెలియజేస్తున్నాను.

---


## స్వామి వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకం

**ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



రాయపర్తి, జనవరి 12,తరంగాలు :స్వామివివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని,ఆయన అడుగుజాడల్లో నడిచి యువత సన్మార్గం వైపు పయనించాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపర్తి మండలం కాట్రపెల్లి గ్రామంలో శ్రీ స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విగ్రహ దాత, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి హాజరై స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత యువతలో చైతన్యాన్ని రాగిల్చి సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనుడు స్వామి వివేకానందుడని, ఆయన స్వరం శతాబ్దం దాటినా నేటికీ ఆ మాటలు యువకుల హృదయంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయన్నారు. యువత దేశ భవిష్యత్తు అని, వారి శక్తిని నిర్మాణాత్మకమైన పనులకు ఉపయోగించాలని ఉద్బోధించిన మహానుభావుడు స్వామి వివేకానంద అని అన్నారు.స్వామి వివేకానంద సూక్తులను అలవర్చుకుని,యువతీ యువకులు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, స్థానిక సర్పంచ్ రాపాక పద్మ,మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వర్,వివేకానంద యూత్ వ్యవస్థపాక అధ్యక్షులు ముద్రబోయిన శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు చెన్నబోయిన విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కత్తి సుధాకర్, పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి,ఐత జంపి యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే మధిర పట్టణ అభివృద్ధి జరిగింది

**కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో మధిర మున్సిపాలిటీకి చేసింది శూన్యం**

**ఆరు గ్యారెంటీల కార్డు కాదు భట్టి భాకీ కార్డు తో ప్రజల్లోకి వెళ్తాం**

**మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుంటే అభివృద్ధి కమిటీలు, నిధులు మంజూరు పేరుతో కాంగ్రెస్ కొత్త డ్రామాలు**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పేరుతో నాశనం చేసిన రోడ్లకు మర్మతులు చేయలేని వారు అభివృద్ధి చేస్తారా**

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 12 తరంగాలు : కాంగ్రెసు రెండేళ్ల పరిపాలల్లో ప్రజలకు చేసింది శూన్యమని నామా నాగేశ్వరరావు అన్నారు. సెంట్రల్ లైటింగ్, లకారం ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, పార్కులు, ఇండోర్ స్టేడియం, 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు సహా కోట్లాది రూపాయలతో పట్టణ అభివృద్ధి మేమే చేశాం .మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరేసి..మూడో సారి హ్యాట్రిక్ గా మధిర మున్సిపాలిటీని కైవసం చేసుకుంటాం.పార్టీ శ్రేణులు మనం చేసిన అభివృద్ధి, సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం చేయాలి.మధిర లో పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం లో మాజీ పార్లమెంట్ సభ్యులు, ఎన్నికల ఇంచార్జ్ నామ నాగేశ్వరరావు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే మధిర మున్సిపాలిటీ అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం నాడు మధిర నియోజకవర్గం కేంద్రం మధిర లో పార్టీ కార్యాలయం నందు మాజీ జడ్పీ చైర్మన్, పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన జరిగిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం లో పాల్గొన్న మాట్లాడుతూ ఇటీవల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు లతో ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలతో హైదరాబాదులో మీటింగ్ జరిగిందని, ఈ సందర్భంగా నాయకులకు రాబోయే మున్సిపల్ ఎన్నికల విషయమై దిశా నిర్దేశం చేసారని అందులో భాగంగా ఈరోజు మధిర పట్టణ ముఖ్య నేతలతో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు ముగిసిన మధిర మున్సిపల్ అభివృద్ధికి చేసింది శూన్యం అన్నారు. జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన మెరుగైన ఫలితాలు సాధించామని అ ఎన్నికల్లో పార్టీ గుర్తు లేనప్పటికీ మెజారిటీ సర్పంచ్ స్థానాలను గెలుచుకున్నామని గుర్తు చేశారు కానీ ఈ ఎన్నికల్లో కారు గుర్తు ఉంటుంది కాబట్టి కేసీఆర్ పాలన కోరుకునే ప్రతి ఒక్కరు కారు గుర్తు కోసం చూస్తున్నారని తద్వారా ఇంకా మంచి ఫలితాలను సాధించడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ మోసం మాటలు , అమలు సాధ్యం కాని 420 హామీలు ఇవ్వడం ప్రజలు వాటిని నమ్మడం వల్లే గత అసెంబ్లీ ఎన్నికల్లో నష్టం జరిగిందన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ఇచ్చిన గ్యారెంటీ భట్టి విక్రమార్క ప్రజలను దాచుకోండి అధికారం లోకి రాగానే ఈ కార్డు ఉంటే చాలు మీకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని పదే పదే చెప్పారని మరి ఇప్పుడు ఆ కార్డు ఎందుకు పనికిరాకుండా పోయిందన్నారు. ఆ గ్యారెంటీ కార్డు ఉంటే సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పిన భట్టి విక్రమార్క ను ఎందుకు అమలు చేయడం లేదని నిలదీయాలి అన్నారు. ఈ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు ఎక్కడ అని ప్రశ్నిస్తూ భట్టి బాకీ కార్డు కొట్టించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చెయ్యాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మధిర మున్సిపాలిటీ లో 2014 తరువాత జరిగిన అభివృద్ధి చూడాలని ప్రజలకు అర్థం అయ్యేలా ప్రచారం చెయ్యాలన్నారు. మధిర లో 100 పడకల ఆసుపత్రి బీఆర్ఎస్ హయాంలో కట్టిందని భట్టి ఇప్పుడు రిబ్బన్ కట్ చేసి క్రెడిట్ తీసుకోవాలని చూస్తున్నాడన్నారు. మధిర పట్టణం లో రైతు వేదికలు, డంపింగ్ యార్డు, ఇండోర్ స్టేడియం, ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, అంబేద్కర్ విగ్రహం, కోర్టు భవనం, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, రిజిస్టర్ ఆఫీస్, పార్కులు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ సహ అన్ని కేసీఆర్ పాలనలో మాత్రమే జరిగాయని తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పేరుతో రోడ్లను ధ్వంసం చేశారని వాటి మర్మతులే చేయలేని వారు పట్టణ అభివృద్ధి చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ హయాం లో చేసిన భివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లి వివరించాలని ఆయన గులాబీ పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజల్లో అలానే అన్ని వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, రాష్ట్రం లో తిరిగి మళ్లీ అధికారం లోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అన్నారు. అలానే మధిర మున్సిపాలిటీ లో కూడా మూడో సారి విజయం సాధించి గులాబీ జెండా ఎగరేస్తాం అన్నారు. మీటింగ్ తర్వాత మధిర పట్టణం లో టీడీపీ నుండి కొందరు నాయకులు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సమావేశం లో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యతనివ్వాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ ప్రతినిధి: 12 జనవరి, తరంగాలు:

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను పరిష్కరించేందుకు అధికారులు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులు, అధికారుల తో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరించాలని జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను నేరుగా కలిసి విన్నవిస్తూ అర్జీలను అందజేశారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తూ వారు చెప్పిన అంశాలను కలెక్టర్ ఓపికగా విన్నారు. అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు మండలాల తహసిల్దార్లతోనూ ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం 110 అర్జీలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 12,(తరంగాలు): మండలంలోని సాగరం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ,పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది ఈ శిబిరంను గ్రామ సర్పంచ్ తాటికాయల మమత చైతన్ కుమార్ ఉపసర్పంచ్ కత్తుల సుమన్ ప్రారంభించినారు. ఉప్పుగల్ పశువైద్య ధికారి డా . కాకుమాను శ్రీనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగనిర్ధారణ విర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు ఉప్పుగల్ పశు వైద్యాధికారి కాకుమాను శ్రీనాథ్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ శిబిరంలో 46పశువులు రాగా 16 ఎదుకు రాని 23 దూడలకు నట్టల నివారణ మందులు 6గెదేలకు కృత్రిమ గర్భధారణ 14గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపినారు శిబిరంలో వి.ఏ.కొండేటి. కుమార్ , గోపాలమిత్ర సూపర్వైజర్ వై .రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు కత్తుల లచ్చయ్య , గుజ్జరి రాజు గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## కొత్త కియా సెల్టోస్ కార్‌ను ఆవిష్కరించిన
# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**అత్యాధునిక హంగులున్న ఈ మోడల్ మరింత ఆదరణ పొందాలని ఆకాంక్షించిన రామసహాయం**




ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 12 తరంగాలు : ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా తన రెండో జనరేషన్ సెల్టోస్ ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం నగరంలోని గోపాలపురం వద్ద గల ఆటోమోటివ్ కియా షోరూంలో జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ఆవిష్కరించారు. సేల్స్ జనరల్ మేనేజర్ కే. శ్రీనివాస్, సర్వీస్ మేనేజర్లు వెంకటకృష్ణ, పవన్ ఈ వాహన ప్రత్యేకతలను ఎంపీకి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ...మిడ్ సైజ్ ఎస్ యూవీ సెగ్మెంట్లో మంచి ఇంటీరియర్, ఎక్స్ టీరియర్లతో పనోరమిక్ సన్ రూఫ్ తో ఎంతో ఆకర్షణీయంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా కియా షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ.. మన రహదారులకు తగినట్లుగా మోడల్ రూపకల్పన జరిగిందని, బోల్డ్ స్టైలింగ్, వెర్సైటల్ ఇంజన్ ఆప్షన్లను అందిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డిని షోరూం సిబ్బంది ఘనంగా సత్కరించగా.. సెల్టోస్ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షిస్తూ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ ( టీఏసీ ) సభ్యులు ఉమ్మినేని కృష్ణ, కాంగ్రెస్ నాయకులు మొగిలిచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ పరీక్షలు సమన్వయంతో నిర్వహించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**

వరంగల్ ప్రతినిధి,12 జనవరి, తరంగాలు: ఫిబ్రవరి 2 వ తేదీ నుండి నిర్వహించబోయే ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు, ఫిబ్రవరి 25 నుండి జరిగే ఇంటర్ వార్షిక పరీక్షలను అన్ని విభాగాల వారీగా, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సోమవారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ త్వరలో నిర్వహించబోయే థియరీ పరీక్షల వివరాలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఉదయం, సాయంత్రం రెండు పూటలా నిర్వహించబడుతాయని, ఈ సం. 28 ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో, 26 థియరీ పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించబడుతాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సం. జనరల్ 5386, ఒకేషనల్ 839 మొత్తం 6225 విద్యార్థులు, ద్వితీయ సం. జనరల్ 4977, ఒకేషనల్ 855 మంది మొత్తం 5832 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా పరీక్షల కమిటీ, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్, 26 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 26 మంది డిపార్ట్ మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి మరియు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాహనాల రాకపోకలకు, ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాల స్టోరేజ్, కార్యాలయ విధులు తదితర అంశాలు పటిష్టంగా జరగాలన్నారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ శ్రీధర్ సుమన్, విద్య-వైద్యం, పోలీస్, రెవెన్యూ, పోస్టల్, ఆర్టీసీ తో పాటు డీఈసీ సభ్యులు మాధవరావు,విజయ నిర్మల, కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, రఫీ, సందీప్, కొలంబో తదితరులు పాల్గొన్నారు.



## పశువైద్య శిబిరం
# మేలుజాతి దూడల ప్రదర్శన



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, జనవరి. 12, తరంగాలు:కేసముద్రం మండలం వెంకటగిరి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ శిబిరంను గ్రామ సర్పంచ్ భూక్య జ్యోతి పవన్ మరియు ఉపసర్పంచ్ శీలం వెంకటేశ్వర్లు ప్రారంభం చేసి పశువైద్య శిబిరం ను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఇట్టి శిబిరం కు హాజరు అయిన కేసముద్రం మండలం పశువైద్య అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ కేవలం ఆడదు డలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది స్థానిక పశు వైద్య అధికారి డాక్టర్ విజయకుమార్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగింది.ఈ శిబిరంలో 75 పశువులు రాగా 37ఎదుకు రానిపశువులకు 24దూడలకు నట్టల నివారణ మందులు, క్యాల్షియం లవణ మిశ్రమం ఇవ్వడం జరిగింది 5 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు 8 పశువులకు సాధారణ చికిత్సలు చేయడం జరిగింది శిబిరంలో ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ కె. రఘువీర్ , గోపాలమిత్రులు ఎస్.కె సుభాని, యస్ సుధాకర్ మరియు గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# అమీనాబాద్ గ్రామంలో ముగ్గుల పోటీ నిర్వహణ..




**విజేతలకు బహుమతులు అందించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన రమేష్ గ్రామ సర్పంచ్ దార రంజిత్..**

చెన్నారావుపేట జనవరి 12 తరంగాలుచెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించగా సోమవారం విజేతలకు బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ గ్రామ సర్పంచ్ దారా రంజిత్ లు పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు..ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ గ్రామ సర్పంచ్ రంజిత్ లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మహిళల్లో పోటీ తత్వంఉండాలని ఆయనఅన్నారు. .మహిళలను ప్రోత్సహించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ఈ సందర్భంగా వారు అన్నారు..మొదటి బహుమతి రూ.3 వేలు కుండే భవాని రెండవ బహుమతి 2 వేలు ఊరుగొండ మన్విత మూడవ బహుమతి రూ.1 వెయ్యి మరియు పాల్గొన్న మహిలందరికి కన్సోలెంట్ బహుమతులను అందించారు..ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ గ్రామ ఉప సర్పంచ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ,మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్ మండల ప్రచార కార్యదర్శి మాధారపు చరణ్, లింగాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చిక కుమార స్వామి, వార్డు సభ్యులు దయ్యాల రాజు,సింగరబోయిన కుమారస్వామి, ఊరుగొండ సునీత,అర్ష సునీత, మాజీ సర్పంచ్ బండి బాలరాజు, ఊరుగొండ కుమారస్వామి, మండల భాస్కర్ , కుమార్ స్వామి అయితే రామ్ మోహన్ రాజు, సంపత్, దిలీప్,రఘు, తదితరులు పాల్గొన్నారు..

# యువత విద్యా క్రీడ రంగాలలో రాణించాలి

**ఎస్ఐ మాలోత్ సురేష్**



నర్సింహులపేట జనవరి 12 తరంగాలు

యువత విద్యా క్రీడ రంగాలలో రాణించాలని ఎస్ఐ సురేష్ అన్నారు.నర్సింహులపేట మండలం పకీర తండాలో సోమవారం సీతారామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎస్సై పాల్గొని జిల్లాస్థాయి కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, రవి, పిటీ భద్రయ్య, నేతావత్ కిషన్, నెహ్రూ నాయక్ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మృతుడికి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య

జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 12,,(తరంగాలు): మండలంలోని రఘునాథపల్లి గ్రామానికి చెందిన ముప్పిడి ఎల్లయ్య మరణించగా విషయం తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం, కీసరి జయలరెడ్డి-భూపాల్ రెడ్డి 2000,ఎడ్ల వెంకటయ్య 1000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నీలకంటి కుమారస్వామి, భోగం సాయిలు, ముప్పిడి అనిల్,ఎడ్ల నరసయ్య, ఎడ్ల శంకర్, పాస్టర్ కుమార్, ఎడ్ల వెంకటస్వామి, పాల్గొన్నారు.



# సీఎం కప్--2026 పోటీలను విజయవంతం చేయాలి



**- ఎమ్మెల్యే నాగరాజు పిలుపు**

**క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక బలం, క్రమశిక్షణ, సహనం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయి.**

**క్రీడారంగ బలోపేతానికి ప్రజాప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తూ ముందుకు సాగుతోంది.**

**గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి సీఎం కప్ క్రీడా పోటీలు దోహదపడుతున్నాయి.**

**విద్యార్థులు,యువత మత్తును వదిలి మైదానాల వైపు రావాలని ఎమ్మెల్యే నాగరాజు పిలుపు**

**సీఎం రేవంత్ రెడ్డి క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ క్రీడారంగ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారు**

**తెలంగాణ నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..**



పర్వతగిరి,తరంగాలు (జనవరి 12 ):-తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రతి జిల్లా, మండల, డివిజన్, గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న రెండవ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్--2026 కార్యక్రమంలో భాగంగా పర్వతగిరి మండల కేంద్రంలో టార్చ్ ర్యాలీగా నిర్వహించిన క్రీడా జ్యోతి ర్యాలీని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు,వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ తో కలిసి చీఫ్ మినిస్టర్ కప్ టార్చ్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత వాయనాడ్ ఎంపీ శ్రీమతి ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో చీఫ్ మినిస్టర్ కప్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని,గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించబడుతున్నాయని అన్నారు. క్రీడా జ్యోతి ర్యాలీ అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా,యువతలో ఆరోగ్య అవగాహన, క్రీడలపై ఆసక్తి, ఐక్యతా భావాన్ని పెంపొందించే ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు.నేటి యువత మొబైల్ ఫోన్లు, మత్తు పదార్థాల వైపు ఆకర్షితమవుతున్న ఈ తరుణంలో క్రీడలు వారిని సరైన దారిలో నడిపించే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు.క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక బలాన్ని, క్రమశిక్షణను,సహనం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని ఎమ్మెల్యే వివరించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువత పోటీ తత్వాన్ని ఆరోగ్యకరంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుకుంటారని అన్నారు. విజయం సాధించినప్పుడు ఆనందాన్ని, ఓటమిని ఎదుర్కొన్నప్పుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే తత్వాన్ని క్రీడలు నేర్పుతాయని తెలిపారు. క్రీడారంగ బలోపేతానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముందుకు వెళ్తుందని, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని, తమ ప్రతిభను చూపించి ఆయా గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. నేటి సమాజంలోని విద్యార్థులు,యువత మత్తును వదిలి మైదానాలకు రావాలని, సీఎం రేవంత్ రెడ్డి క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి క్రీడారంగ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారని, ఇటీవలే ప్రఖ్యాత ఫుట్బాల్ క్రీడాకారుడు మెస్సిని హైదరాబాద్ కు తీసుకొని వచ్చారని స్పష్టం చేశారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సరైన మార్గంలో ప్రయాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రతి గ్రామం నుంచి,ప్రతి మండలం నుంచి యువ క్రీడాకారులు ముందుకు వచ్చి చీఫ్ మినిస్టర్ కప్ పోటీల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించినప్పుడే యువతకు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం క్రీడాకారుల కోసం మౌలిక వసతులు, క్రీడా మైదానాలు, శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తూ వారికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నాగరాజుపేర్కొన్నారు. చీఫ్ మినిస్టర్ కప్ వంటి కార్యక్రమాలు భవిష్యత్‌లో రాష్ట్రానికి గొప్ప క్రీడాకారులను అందిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని, క్రీడలను ఒక కెరీర్‌గా చూసే దృక్పథన్ని పెంచుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా యువత ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని, క్రీడాకారులు క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకుంటారని అన్నారు. గ్రామీణ ప్రాంతౌ





# 18న ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా జరుపుకోవాలి

## కూరపాటి టీడీపీ శ్రేణులకు పిలుపు



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 12 తరంగాలు : తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఖమ్మం ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం హాజరై మాట్లాడారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గ్రామ గ్రామాన పట్టణంలో పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు ఎక్కడ వివాదాలకు తావు లేకుండా సజావుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు, ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి జరుపుకోవాలని, భారీ అన్నదాన కార్యక్రమం కూడా జరుగుతుందని అన్నారు, పార్టీ కార్యాలయం నుండి ఖమ్మం నగరం మొత్తం బైకు ర్యాలీ జరుగుతుందని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు, రేపు జరగబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ, మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్ ఎన్నికలలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకే పోటీ ఉంటుందని, మన జాతీయ అధ్యక్షుడు ఏపీ సీఎం నారా చంద్రబాబు గారు, ఆదేశాలతో పోటీ చేయడం జరిగితే ఉత్సాహవంతులైన యువతకు ప్రాధాన్యత ఉంటుందని, అంతవరకు సమయంవ్వనం పాటించాలని అన్నారు, అనంతరం టిడిపి నాయకుడు షేక్ సైదా మృతి చెందిన విషయం తెలుసుకొని. నిమిషం పాటు మౌనం పాటించి సమావేశం లోనీ నాయకుల సహకారం తో కలిపి తక్షణసాయంగా 15వేల రూపాయలు సభలోనే మృతుడి భార్య ఖజా భీ కి అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హడ్ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, వనమా వాసు, వాసిరెడ్డి భాస్కరరావు, మంద వెంకట నారాయణ, మందడపు సుధాకర్, అరెం వరలక్ష్మి, రామయ్య, మల్లెంపాటి అప్పారావు, ప్యారిస్ వెంకన్న, గుడెపిన్ని నాగేశ్వరరావు, మందపల్లి కోటేశ్వరరావు, మేకల సత్యవతి, తాడిశెట్టి స్వాతి, కామ అనిత, మంగమ్మ, లావణ్య, ఝాన్సీ, నున్నా నవీన్, కన్నేటి పృధ్వీ, కూచిపూడి జై, నల్లమల రంజిత్, బ్రహ్మం, 60 డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు రఘునాథపాలెం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ వాటర్ పైప్ లీకేజ్

**మరమ్మత్తులు చేపట్టిన 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 12 తరంగాలు : అల్లిపురం రోడ్ టేక్ వేవ్ ముందు మిషన్ భగీరథ వాటర్ పైపు లీకేజీ అయింది. 19వ డివిజన్ అల్లిపురం కొత్తగూడెం మెయిన్ రోడ్డు టేక్ వేవ్ ఎదురుగా మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ లీకేజ్ అయినందున ప్రజలకు వాహనాల రాకపోకలకు ఇబ్బంది అవుతుందని తెలుసుకొని 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి ఆర్ అండ్ బి అధికారులకు మిషన్ భగీరథ అధికారులకు తెలియజేసి మరమ్మత్తులు చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, నాగదుర్గ, గణేష్, గోపాల్, అజయ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ సమస్యపై వెంటనే స్పందించిన నూతన సర్పంచ్ భూక్య సోనియా, హరిలాల్



నర్సింహులపేట జనవరి 12 తరంగాలు

నర్సింహులపేట మండలం పెద్ద నాగారం స్టేజి గ్రామపంచాయతీ పరిధిలో జగ్గయ్య తండా నెలకొన్న విద్యుత్ సమస్యను నూతనంగా గెలుపొందిన సర్పంచ్ భూక్య సోనియా - హరిలాల్ పరిష్కరించారు. కొంత కాలంగా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు తండ వాసులు ఈ విషయాన్ని సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన సర్పంచ్, ఏఈ పాండు నాయక్ తో మాట్లాడి, 25 కేవీ కెపాసిటీ కలిగిన కొత్త ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజ్మీర రవిబాబు, కొమ్ము అనిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్, సభ్యులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనవిజయం సాధించిన 11 స్టార్ క్రికెట్ జట్టు

## క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న పాలకుర్తి నాగార్జున



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 12,(తరంగాలు):సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లో సోమవారం నిర్వహించిన క్రికెట్ పోటీలలో కేశపురం జట్టుపై స్వల్ప తేడాతో 11 స్టార్ క్రికెట్ జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా విజయలక్ష్మి మోడరన్ రైస్ మిల్ మేనేజింగ్ డైరెక్టర్ పాలకుర్తి నాగార్జున మాట్లాడుతూ 11 స్టార్ క్రికెట్ టీం ను అభినందించారు. అలాగే క్రీడల పై మక్కువతో పాలకుర్తి నాగార్జున క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ కూడా స్పాన్సర్ చేయడం జరిగింది. ఇలాగే క్రీడాకారులు మరిన్ని మ్యాచ్లలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుల్ల మోహన్ రావు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును మెరుగు రాజుకు అందజేయడం జరిగింది. మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహభావంతో మెదులుతూ క్రీడలు ఆడాలని తెలియజేశారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, స్నేహ సంబంధాలు పెరుగుతాయి అన్నారు. 11 స్టార్ క్రికెట్ జట్టు మరిన్ని విజయాలు సాధించి ఫైనల్ కు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## మేడారం మహా జాతర పోస్టర్ ఆవిష్కరణ



నర్సింహులపేట జనవరి 12 తరంగాలు:గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర బ్రోచర్, పోస్టర్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ (సీతక్క) , అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పార్లమెంట్ సభ్యులు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### స్వామి వివేకానంద గారి విగ్రహానికి

## పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్...

చెన్నారావుపేట జనవరి 12 తరంగాలు

స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రం కూడలిలో వివేకానంద విగ్రహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా సిద్దన రమేష్ మాట్లాడుతూ యువకులు స్వామి వివేకానంద నడిచిన సన్మార్గంలో నడవాలని ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత సేవే లక్ష్యం సేవే మార్గన్నీ ఎంచుకొని ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు..యువత అన్ని రంగాల్లో రాణించాలని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్ మండల ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి మొగ్దు పురం గ్రామ సర్పంచ్ ననుమాస కర్నాకర్ అమీనబాద్ సర్పంచ్ ధార రంజిత్ జోజిపేట సర్పంచ్ లావుడ్యా చందు సీనియర్ నాయకుడు రాదరపు ప్రతాప్ రెడ్డి ఎస్టీ సెల్ జిల్లా



ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ ఉప సర్పంచ్లు దొంతి శ్రీను అలువల శ్రీనివాస్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ననుమాస వీర స్వామి విజయ్ సింగ్ కుండే కుమార స్వామి మెంతుల రమేష్ జోరు వీరయ్య గౌడ్ మాజీ ఎంపిటిసి దారవత్ రాములు నాయక్ వార్డు సభ్యుడు లక్క రాజు గుగులోత్ రవి నాయక్ చిట్టె లింగయ్య రాజు హంస భద్రయ్య వీర స్వామి గుండెబోయిన రమేష్ మిల్కురి రాజు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు.



నర్సింహులపేట జనవరి 12 తరంగాలు

యువజన స్ఫూర్తి ప్రదాత యువతకు ఆదర్శ ప్రాయుడు స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు నర్సింహులపేట మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ పెద్దమాముల యాకయ్య ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను జాగృతం చేసిన స్వామి వివేకానంద గారి ఆలోచనలు ఆదర్శాలు నేటికీ దేశ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.వారు చూపిన విలువల బాటలో నడుచుకుంటూ దేశ నిర్మాణంలో యువశక్తి కీలక పాత్ర పోషిస్తూ మరింత బలంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీనుకల రమేష్, ఉపసర్పంచ్ కాసా యాకయ్య, చిర్ర సతీష్, హరిలాల్, టైలర్ గిరి మున్వర్,దోమలయాదగిరి, ఏరానగి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# పల్లెల నుంచి ప్రపంచస్థాయికి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యం

**విద్యార్థులు, యువత మత్తును వదిలి మైదానాల వైపు రావాలి**
**సీఎం కప్--2026 పోటీలను అందరూ విజయవంతం చేయాలి**
**వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి క్రీడా జ్యోతి ర్యాలీని ప్రారంభించిన**
**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**







వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 12,తరంగాలు : పల్లెల నుంచి ప్రపంచస్థాయి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అన్నారు.తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రతి జిల్లా, మండల, డివిజన్, గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న రెండవ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్--2026 కార్యక్రమంలో భాగంగా టార్చ్ ర్యాలీగా నిర్వహించిన క్రీడా జ్యోతి ర్యాలీని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, టెస్కాబ్ క్యాబ్ మాజీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, అధికారులు, యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తొలుత జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి క్రీడా జ్యోతి ర్యాలీని ప్రారంభించారు.అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి క్రీడా జ్యోతి ర్యాలీని ముగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో చీఫ్ మినిస్టర్ కప్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించబడుతున్నాయని అన్నారు.క్రీడా జ్యోతి ర్యాలీ అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా, యువతలో ఆరోగ్య అవగాహన, క్రీడలపై ఆసక్తి, ఐక్యతా భావాన్ని పెంపొందించే ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. నేటి యువత మొబైల్ ఫోన్లు, మత్తు పదార్థాల వైపు ఆకర్షితమవుతున్న ఈ తరుణంలో క్రీడలు వారిని సరైన దారిలో నడిపించే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు.క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక బలాన్ని, క్రమశిక్షణను, సహనం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని ఎమ్మెల్యే వివరించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువత పోటీ తత్వాన్ని ఆరోగ్యకరంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుకుంటారని అన్నారు. విజయం సాధించినప్పుడు ఆనందాన్ని, ఓటమిని ఎదుర్కొన్నప్పుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే తత్వాన్ని క్రీడలు నేర్పుతాయని తెలిపారు.క్రీడారంగ బలోపేతానికి ప్రజాప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టి ముందుకు వెళ్తుందని, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చూపించి ఆయా గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. నేటి సమాజంలోని విద్యార్థులు, యువత మత్తును వదిలి మైదానాలకు రావాలని, సీఎం రేవంత్ రెడ్డి క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి క్రీడారంగ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారని, ఇటీవలే హైదరాబాద్ కు క్రీడాకారుడు మెస్సిని తీసుకొని వచ్చారని స్పష్టం చేశారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సరైన మార్గంలో ప్రయాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రతి గ్రామం నుంచి, ప్రతి మండలం నుంచి యువ క్రీడాకారులు ముందుకు వచ్చి చీఫ్ మినిస్టర్ కప్ పోటీల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించినప్పుడే యువతకు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం క్రీడాకారుల కోసం మౌలిక వసతులు, క్రీడా మైదానాలు, శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తూ వారికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందని తెలిపారు..తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. చీఫ్ మినిస్టర్ కప్ వంటి కార్యక్రమాలు భవిష్యత్‌లో రాష్ట్రానికి గొప్ప క్రీడాకారులను అందిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని, క్రీడలను ఒక కెరీర్‌గా చూసే దృక్పథన్ని పెంచుకోవాలని సూచించారు.క్రీడల ద్వారా యువత ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని, క్రీడాకారులు క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకుంటారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతను, క్రీడాకారులను ఆయన అభినందిస్తూ, భవిష్యత్‌లో మరింత పట్టుదలతో సాధన చేసి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చీఫ్ మినిస్టర్ కప్--2026 పోటీలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఎమ్మార్వో విజయసాగర్, కమిషనర్ సుధీర్ కుమార్, ఎంఈఓ శ్రీధర్, ఎస్సైలు సాయిబాబు, మెరుగు రాజు,టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,మండల,పట్టణ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మైస సురేష్, పట్టణ ఇన్చార్జి అనిమి రెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,మన్నే బాబు, మహమ్మద్ చోటు భాయ్,మారుపట్ల సాయి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరి,చెన్నారం సర్పంచ్ సింధం లలిత-లక్ష్మీనారాయణ,రామోజీ కుమ్మరిగూడెం సర్పంచ్ భూక్య సుశీల-శంకర్ నాయక్ , చంద్రు తండా సర్పంచ్ భూక్యా నీలా- రవి, కాషాగూడెం సర్పంచ్ పటాన్ రజాక్, అంబేద్కర్ నగర్ సర్పంచ్ చిటూరి రాజు, దమ్మన్నపేట సర్పంచ్ దుబ్బ అంజయ్య, బండౌతపురం సర్పంచ్ బత్తిని దశరథం, మహమ్మద్ అక్బర్, శ్రీపాది సతీష్,గడ్డం సమ్మయ్య, గుంటి కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి యాదగిరి, బండారి సతీష్, కొండేటి బాలకృష్ణ,యూత్ నాయకులు తీగల రాకేష్, మండల అధికారులు,వివిధ గ్రామాల కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# అమ్మవారిపేట జాతర ఏర్పాట్లను పరిశీలించిన సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత

వరంగల్ ప్రతినిధి, జనవరి 12,తరంగాలు : అమ్మవారిపేట జాతర ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనరేట్ సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత పరిశీలించారు.మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అమ్మవారిపేట గ్రామం నందు ఈ నెల 28-31 వరకు జరగనున్న శ్రీ మేడారం జాతరకు సంబంధించిన బందోబస్త్ మరియు రక్షణ తదితర అంశాల గురించి సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత అడిగి తెలుసుకున్నారు.జాతర 4 రోజులలో ఏ రోజు ఏమి జరుగుతుంది ఎంత జనాభా వస్తారు.యాత్రికులకు ఏలాంటి సౌకార్యలు ఏర్పాట్లు చేశారు. గతంలో ఏవైనా అనుకోని సంఘటనలు జరిగాయా జాతర కార్యవర్గం సభ్యులు ఎవరెవరు ఏమి పని చేస్తున్నారని వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత మాట్లాడుతూ అమ్మవారిపేట గ్రామంలో స్వయంభువు గా వెలిసిన సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడం ఆనందంగా ఉంది. ఈసారి జాతరకు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నాము. భక్తులకు ఎటువంటి ఆపదలు లేకుండా క్షేమంగా అమ్మవార్లను దర్శించుకునే విధంగా క్యూ లైన్లను ఏర్పాటు చేసి జాతర ప్రశాంతంగా జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాజిపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, వారి సిబ్బంది స్థానిక కార్పొరేటర్ జలగం అనిత రంజిత్, ఆలయ చైర్మన్ కోడూరి భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.







## ఐనవోలు జాతరకు రండి

**మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు ఆహ్వాన పత్రికను అందజేసిన ఒంటిమామిడిపల్లి గ్రామ సర్పంచ్ ఆడెపు స్రవంతి-దయాకర్ , ఉప సర్పంచ్ మజ్జిగ జైపాల్**



ఐనవోలు, జనవరి 12,తరంగాలు :ఐనవోలు జాతరకు రావాలని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు ఒంటిమామిడిపల్లి గ్రామ సర్పంచ్ ఆడెపు స్రవంతి-దయాకర్ , ఉప సర్పంచ్ మజ్జిగ జైపాల్ ఆహ్వాన పత్రికను అందజేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆహ్వాన పత్రికను ఒంటిమామిడిపల్లి గ్రామ సర్పంచ్ ఆడెపు స్రవంతి-దయాకర్ , ఉప సర్పంచ్ మజ్జిగ జైపాల్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ కు అందజేసి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఒంటిమామిడిపల్లి గ్రామ సర్పంచ్ ఆడెపు స్రవంతి-దయాకర్ , ఉప సర్పంచ్ మజ్జిగ జైపాల్ మరియు వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సమ్మెట మహేందర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు



ఐనవోలు, జనవరి 12,తరంగాలు : ఐనవోలు మండల కేంద్రంలో మాజీ ఎంపిటిసి, కాంటెస్టెంట్ సర్పంచ్ అభ్యర్థి బొల్లెపల్లి మధు,ఐనవోలు గ్రామ ఉపసర్పంచ్ బరిగెల భాస్కర్ ఆధ్వర్యంలో ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐనవోలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేందర్ గౌడ్ కు శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం ఆయన తో కేక్ కటింగ్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ మునిగల సమ్మయ్య అలాగే మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి సుధీర్ గౌడ్, అయినవోలు మండలం వైస్ ప్రెసిడెంట్ కొండేటి దిలీప్, అయినవోలు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటికాయల ప్రశాంత్, మాజీ ఎంపిటిసి కొత్తూరు మధు, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొని మహేందర్ కు శుభాకాంక్షలు తెలిపారు

## క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 12,తరంగాలు: వర్ధన్నపేట మండల హెడ్ క్వార్టర్లో జెడ్ పి హెచ్ ఎస్ ల్యాబర్తి ఉన్నత పాఠశాలకు గ్రామ సర్పంచ్ మన్నూరు శారద సోము అందించిన క్యాలెండర్ ను వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అయూబ్,మాజీ డిస్కబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,ఎమ్మార్వో విజయ సాగర్, ఎంపీడీఓ వెంకటరమణ, ఎంఈఓ శ్రీధర్ పాల్గొని ప్రభుత్వ బడి బలోపేతానికి మనబడి పిలుస్తుంది శీర్షిక ద్వారా దాతలు, ప్రధానోపాధ్యాయులు శైలజ, మరియు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఏకరూప దుస్తులు, ఐడి కార్డ్స్, షూస్ తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**హజరత్ మాషూ రబ్బాని 470వ దర్గా ఉత్సవాల్లో పాల్గొన్న**

# ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, జిల్లా అధ్యక్షుడు అయూబ్



వరంగల్ ప్రతినిధి, జనవరి 12,తరంగాలు : వరంగల్ ఉర్సు కరీమాబాద్ దర్గాలో ఘనంగా నిర్వహిస్తున్న హజరత్ మాషూ రబ్బాని 470వ దర్గా ఉత్సవాల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.

అనంతరం ఉర్సు ఉత్సవాలకు విచ్చేసిన సందర్భంగా దర్గా పీఠాధిపతులు నవీద్ బాబా, ఉబేద్ బాబా ప్రజాప్రతినిధులకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఉర్సు ఉత్సవాల ప్రాధాన్యతను వివరించగా, శాంతి, సౌభ్రాతృత్వం, మతసౌహార్దానికి ఇలాంటి వేడుకలు దోహదపడతాయని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# పని చేయకపోతే పోస్టింగ్ ఇవ్వం



– అమరావతి :మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి సత్యప్రసాద్, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, మంత్రి అచ్చెన్నాయుడ‘అందుబాటులో ఉన్న నిధులు ఖర్చు చేయకపోవడం చాలా సీరియస్ విషయం. తీరు మార్చుకోకపోతే ఒకరిద్దరు అధికారులకు పోస్టింగు ఇవ్వం. అప్పుడు మిగిలిన వాళ్లకు తెలిసొస్తుంది’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను హెచ్చరించారు. సచివాలయంలో సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ల సదస్సు సందర్భంగా కేంద్ర ప్రాయోజిత పథకాలు, రెవెన్యూ రాబడి తదితర అంశాలపై చర్చలో సీఎం ఈ విషయమై సీరియస్ అయ్యారు. ‘నిధులు ఖర్చు పెట్టాలని కలెక్టర్ల సదస్సులో లక్ష్యాలు విధించాం. ఏమైనా మార్పు వచ్చిందా’ అని ముఖ్యమంత్రి ఆర్థికశాఖ కార్యదర్శి రోనాల్డ్ రాస్‌ను ప్రశ్నించారు. కొంత మార్పు ఉందని పేర్కొన్న ఆయన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో శాఖల లక్ష్యాలు, సాధన, ఎన్ని నిధులుంటే ఎన్ని ఖర్చు చేశారు తదితర అంశాలను విశ్లేషించి చెప్పారు. సీఎం వాటిని ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తూ ఒక్కో కార్యదర్శిని ప్రశ్నించారు. కొందరు అధికారులు బిల్లులు అప్‌లోడ్ అయ్యాయని, మరికొందరు బడ్జెట్ విడుదల ఉత్తర్వులు తాజాగా వచ్చాయని ఇలా బదులిచ్చారుఒక పథకానికి సంబంధించి విద్యాశాఖ నుంచి డేటా రావాలని ఆర్థిక శాఖ అధికారులు చెబితే.. తాము పంపామని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. తమకు రాలేదని ఆర్థికశాఖ అధికారులు అనడంతో సీఎం మండిపడ్డారు. ‘మూడు నెలలకోసారి కలెక్టర్ల సదస్సు నిర్వహిస్తుంటే పట్టించుకోవడం లేదు. అందుకని ప్రతి నెలా నిర్వహించాలనుకుంటున్నా. ఇప్పుడు వారం వారం సమావేశాలు పెడితే తప్ప ఇలాంటి సమస్యలు పరిష్కారం కావేమో’ అని ఘాటుగా వ్యాఖ్యానించారు. పురపాలకశాఖలో కేంద్ర నిధులు ఖర్చు చేయని అంశాన్ని సీఎం ప్రస్తావించారు. ‘నారాయణ గారూ చూడండి (మంత్రిని ఉద్దేశించి), మీ కార్యదర్శి మీరూ కలిసి ఏం చేయాలో ఆలోచించండి’ అని అన్నారు. హోం శాఖకు సంబంధించి కేంద్ర పథకాల నిధులు ఖర్చు చేయలేదని రెండు సందర్భాల్లో చర్చకు వచ్చింది. ‘డీజీపీ గారు డబ్బుల్లేవంటారు. ఉన్న నిధులేమో ఖర్చు పెట్టరు’ అని సీఎం ఆక్షేపించారు. మా ఖాతాకు నిధులు రాలేదని డీజీపీ అంటే.. ఇప్పటికే మీ ఖాతాకు చేరాయని ఆర్థికశాఖ అధికారులు జవాబిచ్చారు.బ్లేమ్ గేమ్ వద్దు.‘ఏవో వాదనలు వినిపించి సర్దుబాటు చేయడం కాదు. ఫలితాలు కావాలి. అవి సాధించి వచ్చి మాట్లాడండి. బ్లేమ్ గేమ్ వద్దు. ఒకరిపై ఒకరు నెపం నెట్టుకునే రోజులు పోయాయి’ అని ముఖ్యమంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘ఆర్థికశాఖ అధికారులతో సమస్యలుంటే అక్కడ, దిల్లీలో కేంద్ర శాఖలతో సమస్యలు ఉంటే అక్కడ మాట్లాడుకోవాలి. నాతో (ముఖ్యమంత్రి కార్యాలయంతో) సమస్య ఉంటే వచ్చి మాట్లాడండి’ అని తేల్చిచెప్పారుజీఎస్‌డీపీకి తగ్గట్టు రాబడి ఎందుకు లేదు?రాష్ట్రంలో జీఎస్‌డీపీ పెరిగినప్పుడు ప్రజల ఆర్థికశక్తి పెరుగుతుంది. కొనుగోళ్లు పెరుగుతాయి. ఆ ప్రభావం కనిపించకపోతే ఎందుకు లేదో విశ్లేషించాలి. లోపం ఎక్కడుందో గమనించి, సరిదిద్దాలి. వ్యాపారం నీతిగా జరిగేలా చూడాలి. ఆదాయం ఇందుకు తగ్గింది, ఇందుకు పెరిగిందని అధికారులు ఏదో ఒక జస్టిఫికేషన్ ఇచ్చేస్తే ప్రయోజనం లేదు. పనితీరు మెరుగుపడాలి. పన్నులు, ఆర్థిక కార్యకలాపాలు ఒకేలా ఉన్నా.. ఒక శాఖ రాబడి పెరిగితే మరో శాఖలో తగ్గింది. అంటే ఆ శాఖలో ఎక్కడో సమస్య ఉన్నట్లు అర్థం’ అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.మార్చి 15 కల్లా దిల్లీ వెళ్లి నిధులు తెచ్చుకుందా‘ఫిబ్రవరిలోనే రాష్ట్ర బడ్జెట్ పెడదామనుకుంటున్నాం. మార్చి 15 నాటికి అందరం దిల్లీ వెళ్లి కూర్చుందాం. నాలుగో విడతలో వీలైనన్ని కేంద్ర నిధులు తెచ్చుకుందాం. కాబట్టి ఇప్పుడు నిధుల వినియోగంపై అందరూ సీరియస్‌గా దృష్టి పెట్టాలి’ అని సీఎం దిశానిర్దేశం చేశారు. ‘స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు కేంద్రం రూ.450 కోట్లు ఇస్తే రూ.50 కోట్లే ఖర్చు చేశారు. దిల్లీ వెళితే కేంద్ర అధికారులు ఈ విషయం చెప్పారు. ఇచ్చిన నిధులు ఖర్చు చేస్తే ఇంకా ఇస్తామన్నారు’ అని ఆయన గుర్తు చేశారు. ‘ప్రైవేట్ పెట్టుబడులకు సంబంధించి ఆయా ప్రాజెక్టులు తక్షణమే పనులు ప్రారంభించేలా అధికారులు చూడాలి. ఆ ప్రాజెక్టులను ఎప్పటికి సాకారం చేస్తారో కంపెనీలతో మాట్లాడి ముందే తేదీలు నిర్ణయించాలి. ఆ సమయానికి అవి పూర్తయ్యేలా ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లే ఫాలో అప్ చేయాలి’ అని చంద్రబాబు చెప్పారు.

## పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకం

### కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



వరంగల్ ప్రతినిధి, జనవరి 12,తరంగాలు :పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు.హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారుఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్‌పై పెట్టుకున్న విశ్వాసాన్ని మరింత పటిష్టం చేసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే పదవుల కోసం కాదు, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసే సిద్ధాంతబద్ధమైన పార్టీ అని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని భరోసా ఇచ్చారుప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ మరింత బలపడేలా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు కృషి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కాజీపేట బ్రిడ్జి, నాలా సమస్యల పరిష్కారం, వరద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి ఎన్నో కీలక పనులను విజయవంతంగా చేపట్టారని తెలిపారు. నాయిని రాజేందర్ రెడ్డి అవినీతి రహిత పాలనను అందిస్తూ, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నారని ప్రశంసించారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ ఎస్ నాయకులు రౌడీయిజం, అరాచక రాజకీయాలకు పాల్పడ్డారని విమర్శించారుకాంగ్రెస్ పార్టీ అజెండా పూర్తిగా అభివృద్ధి, ప్రజా సంక్షేమమేనని స్పష్టం చేశారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతి డివిజన్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి డివిజన్ పర్యటనను విజయ వంతం చేసి, పార్టీ బలాన్ని మరింత పెంచాలని కార్యకర్తలకు సూచించారుఅనంతరం ప్రియాంక గాంధీ పుట్టిన రోజు సందర్భంగా వారికి ఎంపీ డా. కడియం కావ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశ రాజకీయాల్లో ప్రజల సమస్యలపై నిలబడి పోరాడుతున్న నాయకురాలిగా వారి సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి, జనవరి 12,తరంగాలు : బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పరామర్శించారు. రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ఐత భగవాన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి, భగవాన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండలో ఓసీల సింహగర్జన

### ఓసీల డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్తా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్, జనవరి 12,తరంగాలు : హనుమకొండ జిల్లా కేంద్రంలో ఓసీ జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల మైదా నంలో సింహగర్జన సభ నిర్వహించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓసీల డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. అన్ని వర్గాలు, అన్ని కమ్యూనిటీల సమావేశాలకు హాజరవుతున్నామని, కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఓసీల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వ స్థాయిలో చర్చ జరగేలా ప్రయత్నిస్తానన్నారుక్రిమిలేయర్ ప్రవేశపెట్టి దాన్ని ఆమోదిస్తే అన్ని కులాలలో అన్ని వర్గాలకు మాజీ ఎమ్మెల్యే టి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ఎవరు కోరకున్నా ప్రధాని మోదీ ఈబీసీ రిజర్వేషన్ ప్రవేశపెట్టి వరంగల్ ఆర్యవైశ్య జేఏసీ సాధన కమిటీ కన్వీనర్ గట్టు మహేష్ బాబు మాట్లాడుతూ.. ప్రస్తుతమున్న రిజర్వేషన్ల కారణంగా ఉద్యోగాలు రావడం లేదన్నారు.

## ప్రజల ఆరోగ్యమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



రాయపర్తి, జనవరి 12,తరంగాలు :పేద ప్రజల ఆరోగ్యం కోసమే ప్రజా ప్రభుత్వం ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. మండలంలోని ఊకల్ గ్రామంలో జాతీయ ఆరోగ్య మిషన్ నిధుల కింద రూ. 20 లక్షల వ్యయంతో మంజూరైన పల్లె దవాఖానను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు పట్టణంలోని ప్రభుత్వ ఆస్ప త్రికి వెళ్లి వైద్యం చేయించుకునే వారని, కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామీణ ప్రాంతాల వారికి కూడా అందుబాటులో వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పల్లె దవాఖానల ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకే పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే చికిత్స పొందే అవకాశం కలుగుతుందని అన్నారు.రాయపర్తి మండల అభివృద్ధికి అవసరమైన అన్ని రంగాల్లో తాము కట్టుబడి పనిచేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్థానిక సర్పంచులు, వివిధ గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

### 28 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి



రాయపర్తి, జనవరి 12,తరంగాలు: మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హాజరై రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 28 మంది అర్హులైన లబ్ధిదారులకు మొత్తం రూ. 28,03,248 రూ. విలువైన కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద,బలహీన వర్గాల కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాలు మహిళల గౌరవాన్ని కాపాడుతూ, సమాజంలో సమానత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పూర్తి పారదర్శకతతో అమలు జరుగుతుందని, ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకే ఆర్థిక సహాయం అందుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామ సర్పంచులు, రాయపర్తి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల స్థాయి అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## తుది ఓటరు జాబితా విడుదల




వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 12,తరంగాలు : వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులకు సంబంధించిన వార్డుల వారీగా ఎన్నికల తుది ఫొటో జాబితాను మున్సిపాలిటీ కమిషనర్ సుధీర్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజినల్ అధికారి కార్యాలయం వరంగల్ నందు,వర్ధన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయం తోపాటు వర్ధన్నపేట పురపాలక సంఘం కార్యాలయ నోటీస్ బోర్డు పై ఓటరు జాబితాను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు.

printed published by Owened GADDAM NAGARAJU& Printed at arun publication at arun publicatio,HNO 51/1 indhiramma coony 1, nizampet Hyderabad RNI. NO TELTEL/2022/83463& published at HNO 3-123 shivanagar colony Elanda Wardhannapet warangal 506313.. telangana EDITOR:GADDAM NAGARAJU. CELL:9494923460.
Website: tharangalu.com Emalli: nagarajugaddam009@gamail com